వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 31, ఆగష్టు 2022 16 పేజీలు

## గణేష్ నవరాత్రులు, నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష

- జిల్లా కలెక్టర్ కె.శశాంక



2లో...

# సరిహద్దుల్లో కాల్పుల కలకలం

**తుపాకీతూటాలకు బలైన ఉప సర్పంచ్**

**ప్రజలకు, పార్టీకి ద్రోహం చేసినందుకే శిక్షించామని వెల్లడి**

**దామెర తోగు అడవుల్లో తృటీలో తప్పిన ఎదురుకాల్పులు**

**ఏజెన్సీలో గుబులు రేపిన కమలాపురం సంఘటన**

**మావోయిస్టుల డివిజన్ కమిటీల కదలికలతో ఉలిక్కిపడిన ఏజెన్సీ**

**ఇన్‌ఫార్మర్‌లపై గురిపెట్టిన మావోయిస్టులు**

**పట్టణాలకు పరుగులు తీసున్న పాలకపక్షం నాయకులు**

**దండకారణ్యం అడువుల్లో ప్లీనరీతో డివిజన్ కమిటీలకు చంద్రన్న పదును పెట్టారా ..?**

**తాడ్వాయి, ప్రభాత వార్త :** సరిహద్దులో జరిగిన కాల్పుల సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. చర్లకు చెందిన ఉపసర్పంచ్ను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత మార్చడం కలకలం అయ్యింది. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి.

2 లో..





















# సరిహద్దుల్లో కాల్పుల కలకలం

మొదటి పేజీ తరువాయి

ఈ సంఘటన నుండి తేరుకోకముందే చర్ల సంఘటన దారుణానికి ఒడిగట్టినట్లు అయ్యింది. ఏజెన్సీ అడవుల్లో రెండు రోజుల క్రితం కౌసెట్టువాయి, వీరాపురం అడవుల్లో మావోయిస్టు డివిజన్ కమిటీలతో సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. ఈ విషయం కాస్త బయటకు పొక్కింది. పోలీసులు అప్రమత్తమై అడవులను చుట్టుముట్టారు. ఈ విషయాన్ని పసిగట్టిన అగ్రనేతలు అప్పటికే మకాం మార్చి దామెరతోగు, గుండాల అడవులకు వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ములుగుజిల్లాలోని మంగపేట మండలంలోని రోడ్ల వెంబడి వాల్‌పోస్టల్ వెలిసాయి. దీంతో ఏజెన్సీలో మావోయిస్టులు మళ్ళీ కమలాపురం బెల్ట్‌పై పలు అంశాలను వెల్లడించడం గ్రామస్తుల్లో అలజడి మొదలైంది. కానీ ఆ వాల్‌పోస్టల్‌లు వేసింది మావోయిస్టు పార్టీ కాదని, ఎవరో రాసి వేసినట్లుగా మావోయిస్టుల పేరు బదనం చేసేందుకేనని, మావోయిస్టు మహదేవ్‌పూర్ – ఏటూరునాగారం కమిటీ లేఖ విడుదల చేశారు. దీనిలో ప్రజలను, కార్మికులను మభ్యపెట్టేందుకే ఇలా పాల్పడ్డారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యమే కమలాపురం, అజంజాయిమిల్లు, భద్రాచలం బీపీఎల్ ప్యాక్టరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఇంకా ఇతర ఫ్యాక్టరీలు మూత పడేసి కార్మికుల పొట్టకొట్టారని ఆరోపించారు. కోట్ల రూపాయలను దండుకొని వేలాదిమంది కార్మికులను వీధిన పడేశారని అన్నారు.



**సంచలనం అయిన చర్ల సంఘటన :** సరిహద్దు ప్రాంతమైన చర్లలో ప్రజాప్రతినిధిని మావోయిస్టులు తుపాకీతో కాల్చి హతమార్చడం సంచలనం అయ్యింది. హత్య జరిగిన సంఘటన స్థలంలో లేఖను వదిలి వెళ్ళడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఉపసర్పంచ్‌ను హతమార్చడం వంటి సంఘటన మునుపెన్నడూ చోటుచేసుకోలేదని వాదనలు ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీకు చెందిన ప్రజాప్రతినిధుల్లో భయాందోళన మొదలైంది. ఇన్‌ఫార్మర్‌లపై గురిపెట్టినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా అధికార పార్టీ నాయకుల్లో గుబులు పుట్టింది. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులపై మావోయిస్టులు విరుచుకుపడడం ఇది రెండవ సారి అని, జరిగిన సంఘటనను బట్టి తెలుస్తుంది.

**ఉలిక్కి ఏజెన్సీ గ్రామాలు :** ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సరిహద్దులోని భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలంలో ఉపసర్పంచ్‌ను కాల్చిచంపడం చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధులు అంతా కలవరపడుతున్నారు. ఏజెన్సీలో వారం రోజుల్లోనే పలు సంఘటనలు చోటు చేసుకోవడం చాపకింద నీరులాగానే మావోయిస్టుల పనులు సాగుతున్నట్లు తెలుస్తుంది. కౌసెట్టివాయి, వీరాపురం అడవుల్లో అగ్రనేతలు డివిజన్ కమిటీలతో సమావేశం అవ్వడం, కమలాపురం బెల్ట్ సంఘటన తెరపైకి రావడం, చర్ల సంఘటన జరగడంతో ఏజెన్సీ ప్రజలు భయపడుతున్నారు.

# ఖిలాషాపురంను మండలం చేయాలని మంత్రికి వినతి



**రఘునాథపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త:** బహుజన వీరుడు గోల్కొండ కోటను జయించి పరిపాలించిన సర్వాయిపాపన్న జన్మించిన గ్రామం అయిన రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురంలో ఆయన కట్టించిన కోట కూడా ఉందని, ఈ చారిత్రక గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటిస్తే ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు దక్కినట్లు అవుతుందని అందుకు ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలోరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావును కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో పదహారు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషపురం పెద్దగ్రామంగా ఉండటమే కాకుండా ఒక మండలానికి ఉండాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని వారు మంత్రికి తెలిపారు. ఖిలాషాపురం గ్రామాన్ని మండలం చేస్తే ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు దక్కినట్లు అవుతుందన్నారు. మంత్రి స్పందిస్తూ ప్రజాభీష్టం మేరకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ క్రిష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రకాష్‌రెడ్డి, బన్సూర్య, బక్కయాదగిరి, కొంకిసు పద్మ, బానోతు వెంకట్‌నాయక్, నునావత్‌రమేష్, ఉత్తెపు ఉమారాణి, సత్యనారాయణ, ఎంపీటీసీలు రేణుక, బానోతు బిక్షపతి, రంగమ్మ, బిక్కునాయక్, సీనియర్‌నాయకులు వంగరాములు, రామ్మోహన్‌గౌడ్, మీరయ్య పాల్గొన్నారు.

# పెన్షన్‌ల వయోపరిమితి తగ్గింపు చరిత్రలో నిలిచిపోతుంది

**- మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

**పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వృద్ధులకు అందజేస్తున్న వయో పరిమితి తగ్గింపు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని సీతారాంపురంలో నిర్వహించిన ఆసరా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు 200 రూపాయల పెన్షన్ మాత్రమే వచ్చేదని దాంతో వారికి ఇబ్బంది పడే వారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరాగా ఉండాలని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వృద్దులు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ను రెండువేలకు పెంచి వారికి కొండంత భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రెండువేల పెన్షన్‌తో ఇళ్లలో ఉన్న వృద్దులను వారి కొడుకులు, కోడండ్లు చక్కగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధాప్యంలో చాలా మంది ఓల్డ్‌ఏజ్ హెమ్‌కి వెళ్లేవారని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అందజేస్తున్న రెండువేల పెన్షన్‌తో ఇంట్లోనే ఉంటూ తమ కొడుకు కోడలు మనుమడు,మనుమరాండ్లతో హాయిగా గడిపేలా చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం ఆసరా పెన్షన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు తగ్గించి మరికొంత మందికి ఆసరాగా నిలిచిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ వచ్చి తీరుతుందని అర్హులుగా ఉండి పెన్షన్ జాబితాలో నేరుగా సంప్రదించి పెన్షన్ పొంది ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దామెర మొగిళి, మడికొండ సంపత్‌కుమార్, వార్డు అధ్యక్షులు అల్లె చిరంజీవి, మాజీ ఉపసర్పంచ్‌తోముల రాజయ్య, సుధాకర్, ఎస్‌ఎస్‌ఎల్ అధ్యక్షులు బిక్షపతి లక్కసుమన్, కుమారస్వామి, బండి శ్రీనివాస్, మోరె పరుషురామ్, బండి రాములు, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రులు, నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి

**- జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:** జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనానికి మెరుగైన ఏర్పాట్లకు సంబంధిత శాఖాధికారులతో సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నేడు వినాయక విగ్రహాలను ఏర్పాటుచేయడంతో పాటు విగ్రహాల అంచనాల మేరకు జిల్లాలో నిమజ్జనం ఏర్పాట్లకు ఆయా శాఖల అధికారులు ప్రదేశాలను సందర్శించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## అంకితభావంతోనే గుర్తింపు



**జనగామ, ఆగస్టు30, ప్రభాతవార్త:** విధులపట్ల అంకితభావంతోనే పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని జనగామ ఏసీపీ గజ్జికృష్ణ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏసీపీగా పనిచేసిన కృష్ణ బదిలీ వీడ్కోలు సభకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాం పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఏసీపీగా పోలీస్‌శాఖలో నిస్వార్థంగా అంకితభావంతో పనిచేసిన కృష్ణకు పోలీస్‌శాఖ అధికారులందరూ బదిలీ వీడ్కోలు సమావేశంలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం ఏసీపీ కృష్ణను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జిల్లా అధికారులు పాల్గొని కృష్ణ సేవలను అభినందించారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ శాఖ తనపై నిలిపిన బాధ్యతలను సాధారణంగానే నిర్వహించానని, ఇది ప్రతీ ఒక్కరికి జరిగేదేనన్నారు. నిస్వార్థంగా చేసే పనులు మనకు పేరు తెచ్చిపెడతాయని అప్పుడే వృత్తి ధర్మాన్ని అంకిత భావంతో నిర్వహించినట్లు అని తెలియచేశారు. తన తోటి అధికారులు కూడా సహకరించబట్టే నా వృత్తి ధర్మాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా నెరవేర్చగలిగానని కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీవో మధుమోహన్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐలు, ఎస్‌ఐలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కష్టపడే తత్వాన్ని అలవార్చుకోవాలి

**- లీడ్‌బ్యాంక్ మేనేజర్ టీవీ.శ్రీనివాసరావు**

**జనగామ టౌన్, ఆగస్టు30, ప్రభాతవార్త:** జీవితంలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటే ఎంతటి పనైనా అవలీలగా చేసుకునే అవకాశం ఉంటుందని లీడ్‌బ్యాంక్ మేనేజర్ టీవీ.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జనగామ భారతీయ స్టేట్‌బ్యాంక్‌లో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి టీవీ.శ్రీనివాసరావు పదవీవిరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంరద్భంగా బ్యాంక్ అధికారులు గాయత్రి, శిరీష పదవీవిరమణ పొందిన టీవీ.శ్రీనివాసరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు బ్యాంక్ అధికారులు ఎల్‌డీఎం శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. అనుభవం ఉన్న అధికారి అని ఎటువంటి సమస్యనైనా అవలీలగా పరిష్కరించే సామర్థ్యం ఉన్న వ్యక్తిని పదోన్నతి పొందిన తమకు ఎల్లప్పుడు గురువుగా, సలహాలు సూచనలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా పదవీవిరమణ పొందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను 1986లో, సెప్టెంబరు 30వ తేదీన మెదక్‌జిల్లా శంకర్‌పేట బ్యాంకులో క్లర్‌గా ఉద్యోగం పొందానని అనంతరం అంచలంచెలుగా పధోన్నతి పొంది ఎల్‌డీఎం స్థాయిలో పదవీ విరమణ చెందుతున్నందుకు గర్వంగా ఉందన్నారు.తన జీవిత గమనంలోఎన్ని ఒడిదుడుకులు వచ్చినా అవలీలగా ఎదుర్కొనే తత్వాన్ని భగవంతుడు తనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం పనిచేస్తూ ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తానుకూడా ఇకపై ఏదోపని చేస్తూనే ఉంటానని తెలియచేశారు. ఈపదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి కలవల ఎనివాసరావు, భారతీయ స్టేట్‌బ్యాంక్ ఎల్‌డీఎం, బ్యాంక్ మేనేజర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గట్లకనిపర్తి వాగులో వ్యక్తి గల్లంతు



శాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:
శాయంపేట మండల పరిధిలోని గట్లకనిపర్తి గ్రామ సమీపంలోని వాగులో ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. ఇంటినుంచివ్యవసాయ భూముల వద్దకు చేరే క్రమంలో వాగుప్రవాహం తాళలేక కొట్టుకపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గట్లకనపర్తి గ్రామానికిచెందిన సముద్రాల మల్లయ్య(75) తన కోడలు సముద్రాల రాధో కలిసి ఉదయం తన ఇంటినుంచి వారి వ్యవసాయ భూములకు వచ్చే క్రమంలో వ్యవసాయ భూమికి అనుకుని ఉన్న వాగు మత్తడిని దాటే క్రమంలో కోడలు మత్తడికి ప్రవాహానికి జారిపడడంతో ఆమెను కాపాడే క్రమంలో సముద్రాల మల్లయ్యవాగు ప్రవాహంలో గల్లంతయ్యాడు. గ్రామస్థుల సహకారంతో గజ ఈతగాళ్ల సహకారంతో వాగులో మల్లయ్య ఆచూకీకోసం ముమ్మురం యత్నాలు చేస్తున్నట్లు ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## మున్సిపల్ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్



పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త
విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పరకాల మున్సిపల్ 14వ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని వెలమవాడ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థి దశ మళ్లీ తిరిగి రానిదని అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని సూచించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందించేందుకు గాను మన బస్తీ మన బడి పథకం ద్వారా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల ఉన్నతికి సమన్వయంతో కృషి చేస్తామన్నారు. ఇందుకు సంబందించి అన్ని విధాలుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థల కంటే ఎక్కువగా మౌళిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పేద విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ రూ.వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేరెళ్ల రమాదేవి, రాజయ్య, విద్యకమిటీ చైర్మన్లు రజిత, రమేష్ తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచితంగా వినాయకుడి మట్టి విగ్రహాల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిదిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న నటరాజ్ సూపర్ మార్కెట్ ప్రొప్రైటర్ వాకవర్ల గౌరీశంకర్ కుటుంబసభ్యులు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడటంలో కాపాడటంలో తన వంతు భాగంగా ఈ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు శంకర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలను పూజించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం కూడా ఈ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గ్రహించి తన సూపర్ మార్కెట్ వద్ద వినాయకుని మట్టి విగ్రహాలను ఉచితంగా పొందవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 55క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

శాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:
అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వీరభద్రరావు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం పోలీస్‌సిబ్బంది ప్రగతి సింగారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా టీఎస్ 36 టీ0591నంబరుగల టాటా గ్జినాన్ వాహనంలో 55క్వింటాళ్ల బియ్యాన్ని కొప్పుల గ్రామానికిచెందిన తూర్పాటి శంకర్, తూర్పాటి రమేష్, ప్రగతి సింగారం గ్రామానికిచెందిన దూలం చిన్ని అను వ్యక్తులు పీడీఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని శాయంపేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకుని రాగా, ఎస్ఐ వీరభద్రరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 30వ డివిజన్‌లో మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పోరేటర్



ఖిలావరంగల్, ఆగస్టు 30, ప్రభాతవార్త
38వ డివిజన్‌లో కార్పోరేటర్ బైరబోయిన ఉమా దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ పంప్, రుద్రమాంబ నగర్‌లలో మట్టిగణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దేపల్లి భరత్, కొత్తపల్లి శ్రీనివాస్, రావుల రాజేష్, ధర్మపురి ఓం ప్రకాష్, బేతి యుగంధర్, మట్టేవాడ శ్యాం రావు, శానిటరీ జవాన్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలి



పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త
అసెంబ్లీలో నూతన రెవిన్యూ చట్టం తెస్తున్న సందర్భంగా వీఆర్ఏల అందరికి పేస్కేలు ఇస్తామని వీఆర్ఏ వారసులకు తండ్రుల స్థానంలో తమ పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని నిండు శాసన సభలో స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏ జేఏసీ చైర్మన్ సూర రాజు డిమాండ్ చేశారు. గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘాల ఐక్య కార్యచరణ కమిటి పిలుపు మేరకు పరకాల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష మంగళవారం నాటికి 37వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రకటించిన హామీలను అమలు చేస్తారని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగా అన్ని సౌకర్యాలు వస్తాయని ఆశించి గత 18 నెలలుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు. పేస్కేల్ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించకుండా ప్రస్తుతం ఇస్తున్న రూ.10500 వేతనంపైనే 30 శాతం మాత్రమే పెంచి నేటికి పీఆర్సీ జీవో విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు నాయకులు స్వాతి, రాజు, అశోక్, రాకేష్, రామకృష్ణ, సాంబయ్య, రవీందర్, దేవి, శైలజ విజేందర్, తిరుపతి నర్సయ్యలు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు.




# పొలంలో పడి యువకుడు మృతి



ఐనవోలు,ఆగస్టు30,ప్రభాతవార్త
పొలం బురదలో పడి శ్వాస అందక ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ముల్కలగూడెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై గుగులోతు వెంకన్న, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముల్కలగూడెం గ్రామానికి చెందిన గుండెకారి నాగరాజు(32)డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.భార్యభర్తల మధ్య గొడవ జరిగి భార్య ఇద్దరు పిల్లలతో కలిసి తన తల్లిగారి గ్రామం వెంకటాపురంలోనే ఉంటుంది.కాగా మృతుడి తల్లి హన్మకొండలోని తన కుమార్తె వద్దకు వెళ్లింది.ఒంటరిగా ఉన్న నాగరాజు ఇంటి సమీపంలో ఉన్న బొరు వద్దకు వెళ్లి తన బట్టలు ఉతికి మలవిసర్జన కోసం వెళ్తున్న క్రమంలో పొలం గట్టుపై కాలు జారి బురదలో పడి శ్వాస అందక మృతి చెందిన ట్లు తన భార్య గు ఒడెకారి లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# లారీ - ద్విచక్రవాహనం ఢీ..

## వ్యక్తి మృతి మరొకరికి తీవ్రగాయాలు





జఫర్‌గడ్, ఆగస్టు30, ప్రభాతవార్త:
మండలంలోని రేగడి తండా పరిధిలో టీబీ తండాలో లారీ-ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ధర్మసత్ మంగ్య(35) మృతిచెందగా, మరొక వ్యక్తికి తీవ్రగాయాలు కాగా, చికిత్సనిమిత్తం ఎంజీఎంకు తరలించినట్లు ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు జనగామ జిల్లా అడవికేశ్వాపూర్‌కు చెందిన ధరావోతు మంగు అనతి బంధువు నునావత్ రవితో కలిసి ద్విచక్రవాహనంపై జఫర్‌గడ్ మండలంలోని టీబీతండాలో వారి బంధువు మృతిచెందగా పరామర్శించడానికివచ్చి జఫర్‌గడ్ వెళ్తుతున్న క్రమంలో ఈస్ట్‌గోదావరి జిల్లానుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వస్తున్న లారీ మూలమలుపు వద్ద ఢీకొట్టడంతో వారిని తీవ్రగాయాలు కాగా, వారిని చికిత్స నిమిత్తం జఫర్‌గడ్ ఆస్ప త్రికి తీసుకెళ్లగా మంగ్య మృతిచెందినట్లు తెలిపారు. గాయాలైన రవిని వరంగల్ ఎంజీఎంకు తరలించినటుతె లిపారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకుకేసునవె దాదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

| TODAY APPROXIMATE ARRIVALS & PRICES OF A.M.C WARANGAL | | | | | | 30- Aug -2022 |
|---|---|---|---|---|---|---|
| S. No | Name of the Agricultural commodity | MSP | Estimated Arrivals | Prices (In R.s) | | |
| | | | Bags | Max | Min | Mod |
| 1 | Cotton (PVT) | 6025/- | 500 | 11000 | 9400 | 10000 |
| 2 | Maize (Pvt Traders) | 1870/- | 15 | 2512 | 1911 | 2512 |
| 3 | Red Gram | 6300/- | 7 | 6122 | 4122 | 6122 |
| 4 | Green Gram | 6300/- | 7 | 6122 | 4122 | 6122 |
| 5 | Black Gram | - | 71 | 6903 | 6052 | 6903 |
| 6 | Seasamum (White) | 7307/- | 19 | 12369 | 12273 | 12273 |
| 7 | Bengal Gram | --- | 4 | 2322 | 2322 | 2322 |
| 8 | Groundnut | 5550/- | 170 | 6000 | 4000 | 5000 |
| 9 | Groundnut (Wet) | --- | 80 | 3150 | 2600 | 3000 |
| 10 | Turmeric Kadi | --- | 90 | 6135 | 4500 | 5100 |
| 11 | Turmeric Gola | --- | 30 | 5735 | 4100 | 4700 |
| 12 | Chillies | | | | | |
| | a) Teja A/c | --- | 300 | 23000 | 18000 | 21000 |
| | b) Wonder Hot A/c | --- | 150 | 35000 | 29000 | 33000 |
| | c) US 341 A/c | | 100 | 28000 | 22000 | 26000 |
| | d) Taalu | --- | 150 | 8500 | 4000 | 7000 |
| | Chillies Total | | 700 | | | |




## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ఆరూరి

*పర్వతగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త*

దేశంలో పేద బడుగు బలహీణవర్గాలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో పర్వతగిరి మండలానికి చెందిన 31మంది లబ్ధిదారులకు 31 లక్షల 3594 విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలో ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లిభారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో వృద్ధులకు అండగా నిలిచిన సీఎం

**-ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి**

*రాయపర్తి, ఆగస్టు30, ప్రభాతవార్త*



ఆసరా పెన్షన్‌తో వృద్ధులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని బందును పల్లి, కొత్తూరు,ఏకె తండా, సూర్య తండా,పెరికెడు,కొండాపురం, జయరాం తండా, బాలు నాయక్ తండా,వెంకటేశ్వర పల్లి ,మైలారం,దుబ్బ తండా,జగన్నాథపల్లి,ఊకల్, పానిష్ తండా,మైబుబునగర్ గ్రామాల్లో నూతనంగా వృద్ధులకు మంజూరు చేసిన ఆసరా పెన్షన్ కార్డులు,అనుమతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. ఎంపీడీఓ జి కిషన్, ప్యాక్స్ చైర్మన్ కుందూర్ రామచంద్ర రెడ్డి, ఎంపీఓ రామ్మోహన్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, వర్ధన్న పేట మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ భూక్య భద్రు నాయక్, లేతకుల సుమతియాదవ రెడ్డి, గాదె హేమలత రవీందర్ రెడ్డి, కందికట్ల స్వామి తదితరులు పాల్గొనా న్నరు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*రాయపర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త*

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య మాతృమూర్తి వెంకటనర్సమ్మ మంగళవారం అనారోగ్యంతో మరణించగా టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీనారాయణ ఆమె భౌతికకాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, ఉళ్లేంగుల యాదగిరి, ఇల్లందుల భగవాన్, గోబ్బెట బాబు, చిర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండపంకొలువుదీరనున్న...విఘ్న నాయకుడు

**-నేడు వినాయక చవితి-ఊరూ,వాడల్లో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి-ముస్తాబైన పందిళ్లు..మిరుమిట్లు గొలుపుతున్న గణనాథుడు**

**-9 రోజుల పాటు పూజలు అందుకోనున్న గణనాథుడు**

**-అవగాహన పెరగడంతో మట్టి విగ్రహాలకు జై కొట్టిన భక్తులు**

మొదటి పూజలు అందుకునే గణపయ్య ఉత్సవాలకు పరకాల డివిజన్ ముస్తాబైంది..ఊరూ,వాడా తేడా అన్ని చోట్ల భక్తులు ఉత్సాహంతో మండపాలను ఏర్పాటు చేస్తున్నారు.పర్యావరణంపై అవగాహన పెరిగి మట్టి విగ్రహాల ప్రతిష్ఠకు భక్తులు మందుకొస్తున్నారు.ఇక గణేషుడికి అత్యంత ప్రీతికరమైన పత్రి ధరలు మండిపోతున్నాయి.

*(పరకాల-ప్రభాతవార్త)*



ముల్లోకాల్లో తొలి పూజను అందుకునే ఆది దేవుడు వినాయకుడు ఏ పని మొదలు పెట్టినా ముందుగా వినియాకుడిని భక్తితో నమస్కరించి తొలి పూజ చేస్తే విఘ్నాలు రాకుండా చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తయ్యేఆ ఆదిదేవుడు వినాయకుడు కాపాడుతాడని హిందువుల ప్రగాడ విశ్వాసం. తెలుగు నెలల ప్రకారం శ్రావణ మాసం పూర్తవగానే వచ్చే బాదపద్రమాసంలో నాలుగవ రోజు చవితి రోజున వినాయకుడిని ప్రతిష్ఠించి దేశం మొత్తంలో ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడ ఒక్క వినాయక ఉత్సవాలు మాత్రమే బాద్రశుద్ద చవితి భక్తితో నిను కొలుతుమయా అంటూ చవితి రోజున ప్రతిష్టించిన గణనాధులను పౌర్ణమి ముందు రోజు వచ్చే అనంతపద్మనాభ చతరుద్దసి రోజున నిమజ్జనం చేస్తారు. 9 రోజుల పాటు నిత్యం పూజలందుకున్న గణనాధుడు పొట ్టనిండ ఉండ్రాళ్లు ఆరగించి ఇక్కడ వర్షాలు లేని కారణంగా దేవతలకు చెప్పి వర్షాలు కురిపిస్తాడన్నది నమ్మకం చిన్నారులకు విద్యాభ్యాసం ప్రారంభించే ముందుగాని, కొత్తగా వ్యాపారం మొదలు పెట్టేటప్పుడు గానీ, చివరకు రాజకీయ నాయకులు, తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందు ఇలా ఏ పని మొదలు పెట్టిన ముందుగా వినాయాకుడిని స్మరించి పూజిత్తే ఏ విఘ్నాలు ఎదరవకుండా అనుకున్న పనులు సాఫీగా పూర్తిఅవుతాయని భక్తుల ప్రగాడ విశ్వాసం.

**తొలి పూజ ఎవరికి..?**

దేవలోకంలో ఒకానొక సందర్భంలో దేవతలందరికి ఓ చిక్కు ప్రశ్న ఎదురైందట. త్రిలోకాలలో ముల్లోకాల్లో దేవతలలో తొలిపూజ ఎవరికి? అనేది ఆ ప్రశ్న. అయితే తర్జనా భర్జన మధ్య దేవతలు ఆది దంపతులైన పార్వతి పరమేశ్వరుల కుమారులు కుమారస్వామి గణపతులలో ఇందుకు ఒక్కరు అర్హులని నిర్ణయించారట. ఆ ఇద్దరిలో ఎవరన్నది తేల్చడం కోసం ఆ పరమేశ్వరుడు ఇద్దరిని దగ్గరకు పిలిచి నాయానలారా మీలో ఎవరో ముల్లోకాలు పర్యటించి అక్కడ పుణ్యనాధుల్లో స్నానమాచారించి ముందుగా ఎవరు తిరిగివస్తారో వారే తొలి పూజకు అర్హులని చెప్పారట. దీంతో కుమారస్వామి తన నెమలి వాహనంపై ముల్లోకాల్లోని పుణ్యనధుల్లో స్నానమాచరించడానికి బయలుదేరుతాడు.ఇక మిగిలింది. భారీ కాయుడైన వినాయకుడు. మూషిక వాహనంపై ముల్లోకాలు తిరగడం అసాధ్యమని భావించి తన తల్లిదండ్రులైన పార్వతిపరమేశ్వరుల చుట్టు ప్రదక్షిణ చేసి మిమ్మల్ని పూజించడం కన్నా గొప్ప పుణ్యమేముందని ప్రణమిల్లాడు. ఇక సప్తనధుల్లో తన కన్నాముందే తన అన్న వినాయకుడు స్నానమాచరించి పోతుండటం కనిపించి తల్లిదండ్రుల ఆదేశాలతో ఓటమిని అంగీకరించి ముల్లోకాల్లో తొలి పూజనందుకునే అవకాశం వినాయకుడిదేని కుమారస్వామి కోరారు.వినాయకుడయ్యాడు. అలా బద్రపాదశుద్ద చవితిని వినాయకచవితి మొదలైంది.

**వినాయక చవితి....**

ప్రతి ఏడాదికో మారు వచ్చే బాద్రపడశుద్ద చవితి సకల లోకాలకు పర్వదినం, చవితి రోజున బంగారం,వెండి, రాగి మట్టితో తయారు చేసి వినాయక ప్రతిమను ఆ విగ్రహాన్ని పూజా మందిరంలో ప్రతిష్టించి నిత్యం దూపదీప నైవేద్యాలతో పూజించాలి. వినాయకుడు భోజన ప్రియుడు కొబ్బరికాయలు, అరటిపండ్లు, చెరుకుగడలు, వెలగకాయలు, ఇతర పండ్లు ఉంచాలి, ప్రత్యేకించి ఉండ్రాల్లు పంచబక్ష పరమాన్నాలంటే గణపతికి మహాప్రీతి ఒకసారి వినాయకుడు బొజ్జనిండా ఉండ్రాల్లు తిని శివపార్వతుల వద్దకు వెలతాడు. భారీ కాయుడైన గణపతి తల్లిదండ్రులకు సాష్టాంగా ప్రణామం చేయుటకు అష్టకష్టాలు పడుతండటాన్ని శివుడు జిటాజూటంలో ఉండే చంద్రుడు చూసి పక్కున నవ్వాడాట అది చూసిన పార్వతిదేవి బద్రపదశుద్ద చవితి దినాన నిన్ను చూసిన వారు నీలపనిందాల పాలవుతారని శపించింది.

**చదువుల దేవుడు వినాయకుడు....**

వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పరకాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివిధ దేవాలయాల వద్ద ప్రధాన కూడళ్ల వద్ద వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మండపలాలను అందంగా అలంకరించారు. భక్తులు, స్థానిక నేతలు, అధికారులు ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహించేందుకు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. 9 రోజుల పాటు నిత్య పూజల అనంతరం అనంత చతుర్దశి రోజున వినాయక నిమజ్జ న వేడుకలు జరుపుతారు. ఈ నెల 31న మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి 9 రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించి ఈ నెల 9న అనంత పద్మనాభ చతుర్దశి రోజున భక్తి శ్రద్దలతో స్థానిక చెరువులో కాని చలివాగులో కాని వినాయక నిమజ్జనంతో చవితి ఉత్సవాలు పూర్తవుతాయి.

## జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా తీగల వీరస్వామిగౌడ్

*పర్వతగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని మంగళవారం రోజున పర్వతగిరి మండల పత్రిక విలేకరుల యూనియన్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ముందుగా వివిధ అంశాలపైన యూనియన్ సభ్యులు చర్చించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించారు. యూనియన్ కమిటీ అధ్యక్షులు తీగల వీరస్వామి(సాక్షి), గౌరవ అధ్యక్షులుగా బొమ్మెర రాజ్‌కుమార్(నమస్తే తెలంగాణ), ఉపాధ క్షుడు నడిపెల్లి సుధాకర్(ఆంధ్రజో ్యతి), ముదురుకోల నాగరాజు (సామాజిక తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా నాగుల రాజు (జ్యోతి), కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ (వెలుగు), ఆర్గనైజింగ్ సెక్రటరి వల్లందాసు రంగయ్య(నేటిదాత్రి), మునిగె శ్రీకాంత్(ఘంటారావం), కోశాధికారిగా నాగపూరి రాజగౌడ్(పిపుల్ న్యూస్), ముఖ్య సలహాదారులు గణపురం అశోక్ (ప్రజాకళం), దొడ్డ రమేష్(వార్తా), ఈసీ మెంబర్ ఎండి రఫి(అనుదిన వార్త), గోదారి అనిల్(క్యూ న్యూస్), మిట్టపల్లి రవి, పవన్‌లు ఎంపికయ్యారు. అనంతరం అధ్యక్షుడు తీగల వీరస్వామి మాట్లాడుతూ మన జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ అందరికి న్యాయం చేకూరేలా ఉంటానని ఎవరికి ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని తెలుపుతున్నాని ప్రతిజ్ఞ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

*రాయపర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర రమాదేవి,ఉపాధ్యాయుడు రావుల భాస్కర్ రావుఅన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో పాఠశాల విద్యార్థులతో కలిసి మట్టి గణపతులపై అవగాహన కల్పించారు.ఈ ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అన్నారు.రంగుల వినాయకులు వద్దు మట్టి గణపతులే ముద్దు అన్నారు.రంగురంగుల వినాయకులను చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల నీటిలో ఉన్న జీవరాశులకు,ఆ నీటిని త్రాగిన మనుషులకు,పశువులకు అనారోగ్య సమస్యలు వస్తాయనీ అన్నారు.రంగుల వినాయక విగ్రహాలు అనేక రకాల రసాయనాలతో తయారు చేస్తారనీ వాటి వల్ల పర్యావరణానికి హాని జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరభద్ర శర్మ, గాదె ప్రవీణ్ రెడ్డి, రోజారాణి, స్వర్ణ, రోహిణి, ప్రభాకర్, దేవేందర్, విక్రమ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:

ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ రంజి క్రీడాకారుడు జయచందర్ అన్నారు. ఆత్మీయ క్రీడా కుటుంబం ప్రతిష్టాత్మకంగా పద్మభూషన్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాని వరంగల్ కెమిస్ట్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యన్.ఏ.జయచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమటింపజేసిన క్రీడాకరులను సన్మానించడం అభినందనీయమన్నారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారులను సన్మానించారు. పి.మధుకర్‌ను(భారత హాకి శిక్షకులు), కన్నా వెంకటనారాయణ (మాజీ భారత వాలిబాల్ జట్టు కాప్టెన్) పాలడుగుల వెంకటేశ్వరరావు (మాజీ భారత వాలీబాల్ జట్టు కెప్టెన్), సారంగపాణి (అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు) కొమ్ము రాజేందర్ (బ్యాడ్మింటన్ అంతర్జాతీయ టెక్నికల్ అఫీషియల్) నిమ్మా మోహన్‌రావు, రిటైర్డ్ పీ,డీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టెక్నికల్ ఆఫీషియల్ బెస్టు ఆల్ రౌండర్), కిక్ బ్యాంకింగ్ క్రీడాకారిణి సంతోషిని, సిహెచ్.బిక్షపతి (కబడ్డీ అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడోత్సవాలలో పసిడి పతక గ్రహీత) సన్మానించారు. అలాగే గత నెలలో జయపురం గ్రామానికి చెందిన కుమారి చందు లావణ్య, యూ-20 ఖజికిస్థాన్‌లో జరిగిన అసియన్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా కాత్రావత్ శాంతకుమారి, గత నెలలో తైవాత్‌లో జరిగిన 18 సం.లోపు ఏషియన్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని రూ. 50వేలు వేర్వేరుగా డాజిల్ స్పోర్ట్స్ అధినేత పాలడుగుల వెంకటేశ్వర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమం ఆత్మీయ క్రీడా కుటుంబ వ్యవస్థాపకుడు పి.నరసింహం అధ్యక్షతన వహించగా వరంగల్ డివైఎఫ్‌వో ఇందిరా, సుధీర్, కోటేశ్వరర్రావు, రాజిరెడ్డి, కమలాకర్, సిహెచ్ బిక్షపతి, సీనియర్ క్రీడాకారులు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.






## విఘ్నాలు తొలగాలి... విజయలు కలగాలి

### వినాయక చవితి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుభాకాంక్షలు

ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:



ఈ వినాయకచవితి... ప్రజలకు విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చాలని రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగవేళ ప్రతి ఇల్లు ఒక దేవాలయం కావాలి. సీఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలి. విఘ్నాలు, ప్రజల కష్టాలు తొలగి శాంతి సౌఖ్యాలు నెలకొనాలి. పూర్వ పద్ధతిలో విఘ్నేశ్వరుడికి కలుద్దాం పర్యావరనానికి పాటుపడుదాం. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం. ఆటంకాలెన్ని ఎదురైనా వాటిని అదిగమించి, సలక ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పాలన కొనసాగాలని, ప్రజలు సు:ఖ సంతోషాలతో ఉండాలని మంత్రి కోరారు.

## మహిళా ఉద్యోగిని ఐరన్ డెఫిషియన్సీ గురించి అవగాహన సదస్సు



ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ:
హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఊడీవోసి మహిళా ఉద్యోగిని ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలనీ కుటుంబ బాధ్యతలు చూస్తూ తనగురించి కానీ తన ఆరోగ్య విషయంలో ఎటువంటి జాగ్రత్త వహించడం లేదని ఆరోగ్య సదస్సులు కల్పించటం వలన మహిళా ఉద్యోగినిల విధి నిర్వాహణలో కుటుంబ బాధ్యత నిర్వాహణలో చాలా చురుకుగా పని చేయగలరని నిర్ణయంతో డా.వాణిశ్రీ హసన్‌పర్తి డీఎంఅండ్‌హెచ్‌వో సలహాలు మహిళా ఉద్యోగినీలకు వివరించారు. కుటుంబ బాధ్యత గురించి ఆలోచిస్తారు కానీ స్వతహాగా ఆహారం విషయంలో సరైన ఆహారం తీసుకోవడం లేదని కనుక ఐరన్‌లోపం సంభవించి నీరసం, అలసట, కల్లుతిరగడం, చేతులు, కాళ్లు, తిమ్మిర్లు పట్టడం విపరీతమైన తలనొప్పి, గోర్లు స్పూన్ వలె మార్పు రావడం వంటి సూచనలు అంటే అనేమియా లోపం అని గ్రహించి వెంటనే సరైన డాక్టర్ సలహా మేరకు ఐరన్ మాత్రలు, సీ విటమిన్ వంటివి క్రమం తప్పకుండా వాలని ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, చిరు ధాన్యాలు గుడ్లు, నువ్వులు, బెల్లం, పల్లీలు, ఇవి అన్ని మన అందుబాటులో ఉండేవే కనుక తప్పక తీసుకోవాలని అవగాహన సదస్సులో సవివరింగా అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రిజిస్టర్ నీరజ, మహిళా ఉద్యోగినీలను ఉద్దేశించి ఆరోగ్య పరిజ్ఞానం కల్పించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీ మహిళా ఉద్యోగినిలు అందరు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:

వినాయక చవితి సందర్భంగా హన్మకొండ జిల్లా ప్రజలందరికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికి సలక శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్దించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబ సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. ప్రతి ఇంటా వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించే గణనాథులను భక్తి శ్రద్దలతో పూజలు చేసి అందరికి గణనాథుని ఆశీస్సులతో శుభాలు, విజయాలు చేకూరాలని కోరారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ కల్పనాదేవికి సన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30, ప్రభాతవార్త:
కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ కల్పనాదేవికి భౌతికశాస్త్రంలో డాక్టరేట్ రావడంపట్ల మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ మహేందర్, డాక్టర్ సుమలత, డాక్టర్ రాధిక, కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్, డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ వీణా, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ విజయ్, సంతోష్, లక్ష్మి, రమేష్, రాధిక, మంజుల, వందనశ్రీ, వాణి,శ్రీధర్, శ్రీలక్ష్మి, రాజన్‌బాబు, భాగ్యలక్ష్మి, కుమారస్వామి, దయాకర్,భాగ్యలక్ష్మి, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## రేగాను కలిసిన ఎస్ఐ పి.సంతోష్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుని మంగళవారం బూర్గంపహాడ్ ఎస్ఐగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన పి.సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత పరివేక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ తెలిపారు.



# నేర్చుకున్న విషయపరిజ్ఞానం ఆవిష్కరణలకు దోహదపడాలి








ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30, ప్రభాతవార్త:
కాకతీయ యూనివర్శిటి అర్ధశాస్త్ర విభాగంలో జరిగిన ఫ్రెషర్స్ అండ్ ఫేర్వెల్‌పార్టీకి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ అర్ధశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య సురేష్‌లాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నేర్చుకున్న పరిజ్ఞానం నూతన ఆవిష్కరణలకు దోహదపడే విధంగా ఉండాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు మానవాళికి సంబంధించిన సాంకేతిక, సామాజిక ధృక్పథాలను అలవర్చుకోవడానికి దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ సత్యనారాయణ, అర్ధశాస్త్ర విభాగపు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలుకుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



శాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:
కొత్తగట్టు సింగారంగ్రామంలో పెంబర్తి మల్లయ్య ఇటీవల మరణించడంతో వారికుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. అలాగే ఆరెపల్లి గ్రామంలో గుండారపు లక్ష్మీ ఇటీవల మరణించగా వారికుటుంబ సభ్యులను, శాయంపేట మండలకేంద్రంలో షావొద్దీన్ కుటుంబ సభ్యులను, వసంతాపూర్ గ్రామంలో సురాబ్ ప్రేమ్‌చంద్ కుటుంబ సభ్యులను, కొప్పుల గ్రామంలో గుజ్జుల రంజిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేశారు.

## పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వినీత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులతో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కేసుల వివరాలను అడిగారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు., అన్ని కేసులు వివరాలను క్రమం తప్పకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు.

# నర్సంపేట వార్త

## పల్లె ప్రకృతివనం పరిశీలించిన ఎంపిడివో

దుగ్గొండి, ఆగస్టు 30, ప్రభాతవార్త

పల్లె ప్రకృతివనంను ఎంపిడివో కృష్ణప్రసాద్ పరిశీలించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం పల్లె ప్రకృతి వనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకోవాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు గ్రామాలకు ఆహ్లాదాన్ని ఇస్తాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటి కాపాడుకోవాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు గ్రామాలకు అందాలను ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకం



నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఆర్టీసి ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకమని డిపో మేనేజర్ బాబునాయక్ అన్నారు. జనగాం జిల్లా చిల్పూరు మండలం నష్కల్ గ్రామానికి చెందిన ఆర్టీసి నర్సంపేట డిపో సీనియర్ అసిస్టెంట్(పి) ఆరుట్ల యాదగిరిస్వామి పదవీ విరమణ మంగళవారం డిపో మేనేజర్ కార్యాలయంలో డీ.ఎం.కే.బాబునాయక్ ఆధ్వర్యంలో శాలువా పుష్పగుచ్ఛం, ప్రత్యేక బహుమతులతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ బాబునాయక్ మాట్లాడుతూ స్వామి డిపోలో 11 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని మొత్తం ఆర్టీసి సంస్థలో 37 సంవత్సరాల నుండి అందించిన సేవలు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ ఎస్వీ చారి, ఎంఎఫ్ అమల, హెడ్ కానిస్టేబుల్ బల్గూరి వీరారెడ్డి, ఎన్వీ రెడ్డి, యాకుబ్‌రెడ్డి, వీరారెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్, డిపో బండి బాబు, ఆర్టీసి హరిప్రసాద్, గొలనకొండ వేణు, నాగిశెట్టి ప్రవీణ్, పిన్నింటి రజిత, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేముల బొందయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు



నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

వేముల బొందయ్య కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు పరామర్శించారు.నర్సంపేటకు చెందిన గౌడ సంఘం ప్రముఖ నాయకులు వేముల బొందయ్య రెండు రోజుల క్రితం హఠాన్మరణం చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, బిజెపి నాయకులు వనపర్తి మల్లయ్య, కోమల్‌రెడ్డి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీతాకార్మికునికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, ఆగస్టు 30, ప్రభాతవార్త

చలపర్తి గ్రామానికి చెందిన గొడిశాల చంద్రమౌళి గౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి క్రిందపడగా గాయాల పాలయ్యాడు. బీసీ కార్పొరేషన్ నుండి మంజూరి అయిన రూపాయలు పదిహేనువేల చెక్కును గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ మంగళవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళి గౌడ్ గాయపడిన విషయం మోకుదెబ్బ కమిటీ బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్‌కు తెలియపర్చగా వెంటనే స్పందించి వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూపాయలు 15వేలను మంజూరి చేశారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి తాటి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేషం ఎండి. ఉదయ్‌ప్రకాష్, పాముకుంట్ల రవీందర్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ మండల శాఖ అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్, తిరుపతిగౌడ్, కందుల శ్రీనివాస్‌గౌడ్, మచ్చిక రాజ్‌కుమార్‌గౌడ్, కొలగాని సతీష్‌గౌడ్, మాచర్ల దేవేందర్‌గౌడ్, మాధవ్, కోల తిరుపతి, మురళిగౌడ్ పాల్గొన్నారు.

## హక్కులపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలి

### తహశీల్దార్ మంజుల

నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ రచించిన ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగంలో కల్పించిన పౌరుల హక్కులను ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని దళిత వాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూళనకు ప్రతి వ్యక్తి బాధ్యతగా అవగాహన కలిగి ఉండి సహకరించాలని ఆమె కోరారు. అస్పృశ్యత, దళితుల పట్ల ఎవరైనా చిన్న చూపు చూసినట్లయితే వారిపై చట్టానికి ఫిర్యాదు చేసి తగు న్యాయం పొందాలని ఆమె కోరారు. ప్రతి వ్యక్తికి వ్యక్తికి మధ్య మర్యాదపూర్వకమైన పలకరింపే ఉండాలి తప్పా కులమత భేదాలు అంటరాని తనం లాంటివాటికి తావులేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి కచ్చితంగా రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, అనగారిన



వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వరికె కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వివిధ శాఖల అధికారులు వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళితులకు దరిచేరని పాడిగేదెల పథకం



నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ఆర్భాటంగా దళితులకు పాడిగేదెలను సబ్సిడిపై ఇస్తామని రెండు సంవత్సరాల క్రితం ప్రకటించిన ఇప్పటి వరకు దళిత కుటుంబాలకు అందక పోవడం శోచనీయమని సిపిఎం డివిజన్ నాయకుడు కడియాల వీరాచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కడియాల మనోహార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 400ల మంది దళిత కుటుంబాలు పాడిగేదెల పథకం కోసం దరఖాస్తు చేసుకోగా కేవలం వంద మందికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం మంజూరి పత్రాలు ఇచ్చిందే తప్పా వారికి పాడిగేదెలను అందజేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ప్రకటనలు చేసి చేతులు దులుపుకోవడమే తప్పా రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేసిందేమి లేదని ఆయన దుయ్యబట్టారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఈ పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు అండగా నిలువాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ దళితులకు అండగా ఉండి ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, సమ్మయ్య, రవి, బొడిగె సమ్మయ్య, సదయ్య, పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్దమైన మండపాలు

### విగ్రహాల కొనుగోలులో నిమగ్నమైన భక్తులు

### చిన్నారులు సైతం జైబోలో గణేష్‌మహరాజ్ అంటున్న తీరు

నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రతి ఏడు లాగానే ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాల కోసం మండలంలోని అన్ని గ్రామాలలో గత వారం రోజుల ముందు నుండే భక్తులు ఆయా వాడలలో నవరాత్రి మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వినాయక విగ్రహాల కొనుగోలు కోసం వరంగల్, నర్సంపేట పట్టణాలకు వెళ్లి విగ్రహాల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. చిన్నారులు సైతం చిన్న వినాయక విగ్రహాలతో మండపాలను ఏర్పాటు చేసుకొని కొనుగోలు సమయంలోనే గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో ముందుకు సాగుతున్నారు. బుధవారం వినాయక చవితి



సందర్భంగా ఆయా గ్రామాలలో గణపతి నవరాత్రులు ప్రారంభం కాబోతున్నాయి. మొత్తం గణేష్ చవితి ఉత్సవాలతో నవరాత్రులు భక్తి పాటలతో భజనలతో ప్రతి గ్రామం హోరెత్తే అవకాశం ఉంది.

## మట్టివినాయక విగ్రహ కరపత్రం ఆవిష్కరణ

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

మట్టి విగ్రహ గణపతి వినాయక నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణను స్థానిక నర్సంపేటలో మంగళవారం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీరాముల కోటేశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన పద్మశాలి సంఘం అధ క్షులు బాల్నె సర్వేషం పాల్గొని పోస్టర్‌ను విష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కులబాంధవులు, యువజన సంఘాలు క్రమశిక్షణతో నిబంధనలకు అనుగుణంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల కోటేశ్వర్, పర్ష శ్రీధర్, గాజుల రాము, కోదాటి గోపి కృష్ణ, అడ్డగట్ల సురేందర్, చంద్రమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గుడిసెవాసులపై పోలీసుల దాడి, అక్రమ అరెస్టులు అమానుషం

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

వరంగల్ బొల్లికుంటలో గుడిసెవాసులపై పోలీసుల దాడి అక్రమ అరెస్టులు అమానుషమని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వము బొల్లికుంటలో పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని కేటాయించిన ప్రభుత్వ భూమిలో కొంత మంది స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఆక్రమించుకొని




రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే సీపీఐ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని అక్రమణ దారులకు ప్రభుత్వ అధికారులు అండగా ఉంటూ ప్రభుత్వ భూమిలో అమ్మకాలను జరుపుకుంటే సీపీఐ పార్టీ పేద ప్రజల తోటి ఆక్రమించుకునే గడిసెలును వేసి నివసిస్తున్నారన్నారు. పేద ప్రజలకు భూములు పంచకుండా గుడిసెలను తొలగించి గుడిసె వాసులపై అక్రమ కేసులు బనాయించడం 600 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం ప్రభుత్వం విధానాల పేదల పట్ల ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. ఇప్పటకైనా గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవితి, నాయకులు, నాగరాజు, పిట్టల సతీష్, కమల తదితరులు పాల్గొన్నారు.

## చల్వాయిలో గ్రామ సభ

*గోవిందరావుపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త:*

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఈసం సమ్మయ్య అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఉప సర్పంచ్ యల్లా హరిప్రసాద్‌లు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్, తాగునీటి సమస్యలు నెలకొన్నాయన్నారు. వీధులలో ఉన్నటువంటి విద్యుత్ తీగలపై చెట్లు ఆనుకొని ఉన్నాయని సంబంధిత విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు. అదే విధంగా గ్రామంలో రోజు మొత్తంలో 10 లేదా ఎక్కువ సార్లు విద్యుత్ కట్ చేసి వేయడం వల్ల పెద్ద పెద్ద ఎలక్ట్రికల్ వస్తువులు టీవీలు, రిఫ్రిజరేటర్లు, మిక్సీలు, తదితర వస్తువులు కాలిపోతున్నాయని వాపోయారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ బిల్లుల కోసం మాత్రం ప్రతి నెల 20వ తేదీ రాగానే టార్గెట్ ప్రకారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేశారు. అసరా పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎవరూ కూడా అధైర్య పడవద్దని వారు అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా గ్రామానికి తాగునీటిని సకాలంలో అందిస్తామని అన్నారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి భారతి, ఎంపీటీసీలు నాగలక్ష్మీ మరియు వార్డు మెంబర్‌లు రైతు బంధు అధ్యక్షులు గొల్లం ప్రసాద్, తెరాస చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు రామ్‌పూర్ణ చందర్, ప్రధాన కార్యదర్శి బైకాని ఓదేలు, కో ఆప్షన్ మెంబర్ రాజమల్లయ్య, వార్డుమెంబర్‌లు, రామిరెడ్డి, పీరీల శ్రీను తడళ్ల సాంబయ్య, రాధిక, వాచ్ మెన్ సాంబయ్య, గ్రామ సభలు, అధికారులు, తెరాస నాయకులు మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాటాపురంలో వీధిలైట్లు ఏర్పాటు

**-వినాయకచవితికి ఏర్పాటైన వీధిలైట్లు**

**-రోడ్లను విరజిమ్మే వెలుతురు**

**-గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు మరువలేనివి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి మండలంలోని కాటాపురంలో గ్రామపంచాయతీ సిబ్బంది రెండు రోజులుగా వీదిలైట్‌లను అమరుస్తున్నారు. గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా స్థంబాలకు వీదిలైట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో నేడు బుధవారం వినాయక చవితి పండుగ అయినందున గ్రామంలోని మూడు కూడళ్ళలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరిపేందుకు నిర్వహణలు సన్నాహాలు చేస్తున్నారు. రామాలయ వీధిలో ఒకటి, పాత బస్టాండ్‌లో మరొకటి, కాటాపురం క్రాస్‌రోడ్డులో మూడవది వినాయక ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వహకులు విగ్రహాల ప్రతిష్ట చేయనున్నారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను జరిపి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇక్కడే కాకుండా తాడ్వాయి మండల వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవా లను తిలకించేందుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలు గ్రామాలలోని యువకులు విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. వీధిలైట్ల ఏర్పాట్లలో తారోబార్ యాకుబ్‌పాషా, సిబ్బంది కొంకతి సత్యం, పీ.నాగేశ్వరరావు, బెబ్బేల్, లక్ష్మీ, రేణుక, తదితరులు సేవలందిస్తున్నారు.



## 37వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

*చెన్నారావుపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండలంలో నిరవదిక సమ్మె 37వ రోజున దీక్షా శిబిరంలో అష్టాచెమ్మా ఆట ఆడి నిరసన తెలపడం జరిగింది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన 1 వీఆర్ఏలకు పే స్కేల్, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్, 55 సంవ్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చారు. ఇట్టి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెఎసి చైర్మన్ శీలం రాజు, జనరల్ సెక్రటరి బొల్లెపెల్లి రాజశేఖర్, కో చైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, కన్వీనర్ జన్ను స్రవంతి, కో కన్వీనర్లు నిమ్మనబోయిన రమేష్, సునిల్, కృష్ణప్రసాద్, శ్రీనివాస్, శ్రీలత, రాజ్యలక్ష్మి, పాపయ్య, కాంతయ్య, నరిసింహస్వామి, సుదర్శన్, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జెఏసి పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేయుటకు నెక్కొండ మండల వీఆర్ఏలు 37వ రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శాంతియుత నిరసన సమ్మెను కొనసాగించారు. ఇట్టి సమ్మెలో ముఖ్యమంత్రి హామీలు వీఆర్ఏలకు పేస్కేలు వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ఇట్టిడిమాండ్లు ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ సమ్మెలో జేఏసీ జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, మండల జెఎసి చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా పాల్గొన్నారు.




## మట్టివినాయకుడితో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, ఆగష్టు 30, ప్రభాతవార్త*

మట్టి వినాయకుడితో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి అన్నారు. మండలంలో మందపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి పండుగ సంబరాలు ఘనంగా విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మట్టి వినాయకుడు ప్రతిమలు తయారు చేసి పర్యావరణ పరిరక్షన కోసం అందరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పెట్టుకొని పూజలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మక శక్తిని వెలికి తీయవచ్చన్నారు. అంతర్గత శక్తులు బయటపడుతాయన్నారు. సోదరభావం, భక్తిభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నిర్మళ, నాన్‌టీచింగ్ యూత్ విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గిర్నిబావి న్యూవిజన్ టెక్నోస్కూల్ విద్యార్థులు మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం అని విద్యార్థులు ప్లేకార్డులు పట్టుకొని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలతో కాలుష్యం ఏర్పడుతుందన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పెట్టుకొవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, సాంబయ్య, శ్రీశైలం, గౌతమ్, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.






## మట్టి వినాయక విగ్రహాలే ఆరోగ్యకరం

**-ఎస్ఐ రాజారాం**

*నల్లబెల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త*

ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారైన విగ్రహాల కంటే ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారైన గణపతి విగ్రహాలతోనే ఆరోగ్యకరమని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల మండపాలకు సంబందించిన వివరాలను పోలీస్‌శాఖకు తెలియజేయాలని అదేవిధంగా మైక్ పర్మీషన్‌కు సంబందించిన లింక్‌కు అనుగుణంగా పోలీస్‌శాఖకు తెలియపరుచాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్నేహభావంతో భక్తి శ్రద్దలతో గణపతి నవరాత్రులు జరుపుకొని పోలీస్‌శాఖకు మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రులు ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త*

పేద మధ్యతరగతి ప్రజల రోగాలను ఆసరా చేసుకొని కొంత మంది వైద్యులు అనుమతి లేకుండానే రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రాలను మెడికల్ షాపులను నిర్వహిస్తూ నిబంధనలు పాటించకుండా వైద్యం నిర్వహిస్తూ ఫీజుల పేరుతో విపరీతంగా డబ్బులు తీసుకుంటున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ ఆరోపించారు. తక్షణమే ప్రైవేటు ఆసుపత్రులు రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు మెడికల్ షాపులపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నిబంధనలు పాటించ వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా డివిజన్ నాయకులు జన్ను జమున, ఎన్.భవాని, సునీత, స్వరూప, గణిపాక బిందు, రామా ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.




## ఎపిక్ కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగష్టు30, ప్రభాతవార్త:*

ఎపిక్ కార్డుకు ఆధార్‌కార్డును అనుసంధానం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్టేషన్‌ఘన్‌పూర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ నియోజకవర్గంలోని సూపర్‌వైజర్ ఆఫీసర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్లు స్వచ్ఛందంగా బీఎల్ఓల వద్దకు వెళ్లి తమ ఓటరు కార్డుకు ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ప్రతీ బీఎల్ఓ అలాగే గ్రామస్థాయిలో ఉన్నటువంటి ఉద్యోగులందరి సహాయం తీసుకుని ఓటరుకార్డుకు ఆధార్‌కార్డును అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేసేలా అందరూ సూపర్‌వైజర్ ఆఫీసర్లు బీఎల్ఓలను పర్యవేక్షించాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈసమావేశంలో నాయబ్ తహసీల్దార్ రామారావు, సూపర్‌వైజర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమంపై దృష్టి సారించాలి

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** బాలల సంరక్షణపై దృష్టి సారించి వారి హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో బాలల సంక్షేమ, బాలల సంరక్షణ కమిటీ బేటి బచావో బేటి పడావో జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటి సమావేశం జిల్లా బాలల పరిరక్షణ అధికారి సంతోష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల బాలల సంరక్షణ కేంద్రాలలో ప్రతి మూడు నెలలకు ఒకసారి సంబంధిత అధికారిక కమిటీతో పాటు ఒక మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణ చేసి బాలబాలికల ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు వ్యక్తిగత నివేదిక సిద్ధం చేసి సంబంధిత శాఖ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జీవో ఎంఎస్ నెంబర్ 47 ప్రకారం అర్హులైన పిల్లలకు సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు కల్పించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెన్సిల్ పోర్టల్‌పై విస్తృత అవగాహన కల్పించాలని, ఇట్టి విషయంలో కార్మిక శాఖ ముఖ్య భూమికి పోషించాలని, 14 సంవత్సరాలలోపు బాలకార్మికుల గుర్తించి సంబంధిత యాజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. అర్బన్ డిప్రైవ్డ్ పాఠశాలకు వెళ్లి అక్కడి అవసరాలను గుర్తించి నివేదికను అందించినట్లయితే తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిరు. బీటీ బచావో బేటి పడావోపై మరియు గర్భస్థ లింగనిర్ధారణ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని, నగర కూడళ్లలో భారీ హోర్డింగులు ఏర్పాటు చేయాలని అన్నారు. బాలల సమస్యల తక్షణ పరిష్కారం కోసం బాలల లోక్ అదాలత్ నిర్వహించుటకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. బాలసదానంలో ఆశ్రయం పొందుచున్న బాలికల చదువు సజావుగా కొనసాగించుటకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రవాణా నిమిత్తం ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. బాలల రక్షణ సంరక్షణ కోసం అధికారులు అంఖిత భావంతో పని చేసి బాలల స్నేహ పూర్వక సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. బాల రక్షా భవన్‌కోఆర్డినేటర్ కే.శిరీష మాట్లాడుతూ అన్ని సంక్షేమ గురుకులాల్లో సజేషన్ బాక్స్ ఏర్పాటు చేసి బాల బాలికల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపాలని కోరారు. కాగా కార్యక్రమంలో ప్రగతి నివేదికను డిసిపివో సంపత్‌కుమార్ చైల్డ్ రెస్క్యూ వివరాలను చైల్డ్‌లైన్ నోడల్ కోఆర్డినేటర్ పాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మదన్‌మోహన్‌రావు, కార్మిక శాఖ అధికారులు డా.సామ్యూల్, జాన్ ప్రసాద్‌రావు, ఎస్సీ ఎల్పిపీడి బి. అశోక్, కుమార్, డిటిడివో ప్రేమకళ, డీఎస్సీ డీవో బి.నిర్మళ, ఆర్సీవోలు, వీ.రాంసింగ్, డా.శరత్‌బాబు, శ్రీపాల, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా.పరికి సుధాకర్, కే.శ్రీపాల చైల్డ్‌వేల్ఫేర్ కమిటీ సభ్యులు డా.పరికి సుధాకర్, కే. దామోదర్, ఎస్.రాజేంద్రప్రసాద్, పి.హైమావతి, యాంటీ హ్యూమన్ ట్రాపికింగ్ యూనిట్ ఇన్‌స్పెకర్ కే.సుజాత పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ నవరాత్రుల వేడుకలను సమన్వయంతో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్‌సి హెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** గణేష్ నవరాత్రుల వేడుకలను అధికారులు కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రుల సమన్వయ కమిటీ సమావేశాన్ని డీసీపీ సీతారాంతో కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీనుంచి 9వ తేదీ వరకు నిర్విరామంగా కొనసాగనున్న గణేష్ నవరాత్రుల వేడుకలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించుకునేందుకు కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. నవరాత్రుల వేడుకలను మతసామరస్యం వెల్లివిరిసేలా సంయుక్తంగా సమన్వయంతో చేపట్టాలని, నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో అతిక్రమించరాదన్నారు. విగ్రహాల ప్రతిష్టాపన కొరకై మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులను ఆన్‌లైన్ ద్వారా పొందాలన్నారు. స్టేజి ఏర్పాట్లు అజాగ్రత్త తగదని, విద్యుత్‌సరఫరాకు సామర్థ్యానికి తగినట్లుగా వైర్లను ఏర్పాటు చేసుకునేందుకు విద్యుత్‌శాఖ వారి అనుమతి పొందాలన్నారు. ఎల్ఈడీ లైట్లు వినియోగించాలన్నారు. 24గంటలపాటు మండపాలలో వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం ఏర్పాట్లకై నెల్లుట్ల వద్ద ఉన్న చెరువును సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాలను ఒక క్రమపద్ధతిలో తరలించేందుకు ప్రణాళికబద్ధంగా మ్యాపును సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మత్స్యశాఖ, పోలీస్‌శాఖ అధికారులు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అదేవిధంగా నిమజ్జనానికి ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్ ఏర్పాటు చేయాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీవో మధుమోహన్, ఏసీబీ దేవేందర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్లికార్జున్ ఆర్టీవో శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, డీపీవో రంగాచారి, మత్స్యశాఖ అధికారి నాగన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలు జరుపుకోవాలి : కలెక్టర్ , సీపీ



**ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:** గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం సమావేశ మందిరంలో శాంతి కమిటీ సమావేశానికి సీపీ తరుణ్‌జోషిలు హాజరై మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహణకు జిల్లా యంత్రాంగం ఉత్సవాల నిర్వాహణకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్లమరమ్మత్తులు వంటి సౌకర్యాల కల్పనకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నామని భరోసా కల్పించారు. జిల్లాలో ఎంతో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగతాయని ఈ సారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ వినయక ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, శ్రీవాత్సవ హరిసింగ్, డీసీపీలు అశోక్‌కుమార్, పుష్ప, వెంకటలక్ష్మి, ఆర్డీవోలు వాసుచంద్ర, మహేందర్‌జీ, మనుస్పాల్, సంబందిత శాఖల సిబ్బంది, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

























# మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*పోచమ్మమైదానం, ఆగష్టు 30, ప్రభాతవార్త*




గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడ ప్రైమరీ స్కూల్లో స్థానిక కార్పోరేటర్ ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సీకేఎం హాస్పటల్స్ సిబ్బందితో కలిసి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతవాతావరణ మార్పుల వల్ల ప్రజలు దోమల ద్వారా మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా, పలు రోగాల బారిన పడినవారు వైద్యం పొందాలంటే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినయోగం చేసుకోవాని 24వ డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాకాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలి వారు కారణాలవల్ల అనారోగ్యానికి గురైన వారు వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ వైద్య శిభిరంలో సీకేఎం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, సూపర్వైజర్ ఎండీమసూద్ అలీ, హెచ్‌పి (ఎఫ్) శోభ, పద్మావతి, ఆశాలు రమ, మల్లీశ్వరీ, శ్యామల, తేజశ్రీ, పద్మ, రేణుక, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంపులో సుమారు 100 మందికి కోవిడ్ వ్యాక్సిన్ కూడా ఇవ్వడంతో పాటు స్థానిక ప్రజలకు బీపీ, షుగర్, హెచ్‌బి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ వైద్యశిభిరంలో దాదాపు 800 మందికి వైద్య సేవలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

## నగరంలో గణపతి నవరాత్రులకు ముస్తాబైన మండపాలు

### -వివిధ రూపాలతో గణనాథుని స్వాగత ఊరేగింపులు

*పోచమ్మమైదానం, ఆగష్టు 30, ప్రభాతవార్త*



సకల లోకాలకు శుభాలు కలిగించే ఆ శివ పార్వతుల మద్దుల తనయుడు గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ మహానగరంలో బుధవారం గణపతి నవరాత్రులు పురస్కరించుకొని నగరంలో శోభాయమానంగా మండపాలను వివిధ ఆకృతులలో భక్తులు ఆకర్షితులయ్యేలా వివిధ రకాల సెట్టింగ్‌లతో నిపుణులు తీర్చి దిద్దడం దాదాపు పూర్తి కానున్నాయి.బుధవారం వినాయక చవితి సందర్భంగా విగ్రహాల తరళింపు కార్యక్రమం దాదాపు మొదలైంది. పూర్తయిన మండపాలకు భారీ ఊరేగింపులు, డీజే చప్పులతో చిన్న పెద్ద బేధం లేకుండాచిందులేస్తూ అందే భక్తిశ్రద్దలతో ఆ గణనాథునికి ప్రతి సంవత్సరం లాగానే ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్దలతో విశిష్ట పూజలనుఅందుకుని లోకాలను ఏలే ఆ గణనాథునికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మమాఅన్నదాన కార్యక్రమాలతో నవరాత్రులు పూర్తికాగానే అంతే భక్తిశ్రద్ధలతో భారీ ఊరేగింపులతో నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇప్పటికే నగరంలో అనేక భారీ మండపాలు వివిధ భారీ సెట్టింగులు, దీప అలంకారాలతో భక్తులకు కనువిందు చేయనున్నాయి.

## మట్టి విగ్రహాలను ప్రతిష్ట చేసి పర్యావరణాన్ని కాపాడుదాం

*కాశిబుగ్గ, ఆగష్టు 30, ప్రభాతవార్త*



వినాయక చవితి సందర్భంగా 20వ డివిజన్ పద్మనగర్ పద్మశాలి భవన్ వద్ద కార్పోరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాజీ కార్పోరేటర్ భయ్యస్వామి, మట్టివినాయక ప్రతిమలను ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాను రాను పూర్తిస్థాయిలో మట్టి విగ్రహాలను ప్రతిష్ట పెంచే విధంగా అందరూకృషిచేయాలన్నారు. భగవంతుడికి పూజతోపాటు సృష్టిని కూడా ప్రేమించే విధంగా మట్టి వినాయకులను ప్రతిష్టించడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇక్బాల్ పెండ్యాల సోని బాబు గంజి సాంబయ్య చిమ్మని గోపి బొచ్చు మహేష్ తోట బాలరాజు బొద్దుల కుమార్ జిక్క అశోక్ సబ్బని శ్రీనివాస్, సుంకరి భాగ్యలక్ష్మి సోమాజీ నరేష్ గొర్రె ప్రశాంత్ జాను చిన్న కట్కూరి సాయిరెడ్డి కిరన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేట పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నిక

*పోచమ్మమైదానం, ఆగష్టు 30, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 12వ డివిజన్ దేశాయిపేటలో పెరిక సంఘం నూతన కమిటీని అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నట్ట నారాయణ, కోశాధికారిగా అంకతి రవి, ఉపాధ్యక్షులుగా గోనె వెంకటేష్, ఉపకార్యదర్శిగా బి. రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగాఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన కమిటీకి సహకరించిన దేశాయిపేట పెరుక కులస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా సభ్యుల సమక్షంలో పెరుక కులస్థుల అభివృద్ధికి నిరంతం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి

### -అదనపు డీసీపీ కే.పుష్పారెడ్డి, ట్రాఫిక్ విభాగం

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 30, ప్రభాతవార్త*



వాహనాలు నడిపే క్రమంలో వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీ కే.పుష్పారెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ట్రాఫిక్ డివిజన్ పరిధిలో రోడ్లకు ఇరువపైపులా వాణిజ్య సముదాయాల ప్రాంతాల్లో ఉన్న వాహనాలతో పాటు వాహనదారులకు హన్మకొండ ఇన్స్పెక్టర్ టి. రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నగరంలో ద్విచక్రవాహనదారులకు, ఆటోలు, ట్రాలీలు నడిపే డ్రైవర్లు విధిగా వాహనాలకు నెంబర్‌ప్లేట్ పూర్తిస్థాయిలో కనిపించేలా అమర్చుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో ప్రమాదాలు జరిగినా చోరీలకు గురైనా నెంబర్‌ప్లేట్ సహాయంతో గుర్తించచవ్చన్నారు. నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి అనవసరంగా కేసుల పాలు కావద్దని ఎదుటివారిని గమనించి వాహనాలు నడపాలని, నడిపే క్రమంలో సెల్‌ఫోన్స్ మాట్లాడకూడదని జాగ్రత్తలు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలకు అనుకూలంగా ధృవపత్రాలు, తప్పకుండఆ ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకస్మిక ఘటన జరిగినపుడు ఇన్సూరెన్స్ పాలసీ ధృవపనరతాలు సరిగా ఉన్నపుడే వర్తిస్తాయని లేకుంటే అప్పులపాలు కవాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై యుగేందర్, క్యూఆర్టీ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.




## 25వ డివిజన్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

*పోచమ్మమైదానం, ఆగష్టు 30, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మవురపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 22వ డివిన్‌లో వృద్ధాప్య, వితంతు వికలాంగుల పెన్షన్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు జరిగిందని ఇందులో భాగంగానే ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని స్థానిక ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివకుమార్, ప్రధాన కార్యదర్శి జూపాక సురేష్, సుంచు వంశీ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మైస మొగిలి, సుంచు చిన్న కుమార్, దామెర లలిత, జన్ను ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి ప్రతిమలను పూజించండి

*పోచమ్మమైదానం, ఆగష్టు 30, ప్రభాతవార్త*



పర్యావరణ హితం కోసం మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలని 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి కవిత అన్నారు. మంగళవారం 22వ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్థానిక ప్రజలకు ఆర్‌పిలు బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడుతున్న కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అందుచేత ప్రతి ఒక్కరూపర్యావరణ పరిరక్షణ కోసం మట్టి ప్రతిమలను పూజించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### -ప్రచారం చేసిన కేజీబీవి పాఠశాల విద్యార్థులు

*ఎల్కతుర్తి, ఆగష్టు 30, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఉన్న కస్తూర్భాగాంధీ పాఠశాలలో ఉన్న విద్యార్థినులు మట్టి విగ్రహాలు తయారుచేసి వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కాలుష్యం కోరల్లో ఉన్న భారతదేశం లౌకిక రాజ్యం అనుసరిస్తున్న క్రమంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకొని కాలుష్య నివారణ కోరల నుంచి రక్షించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కస్తూర్భా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ అనితాదేవి, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**జఫర్‌గడ్, ఆగస్టు30, ప్రభాతవార్త:** జఫర్‌గడ్ మండలకేంద్రానికి చెందిన బజ్జూరి సరళకు కరోనా చికిత్స నిమిత్తం మంజూరైన చెక్కును మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం అందచేశారు. హన్మకొండలోని కడియం శ్రీహరి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బజ్జూరి సరళకు మంజూరైన మూడులక్షల రూపాయల విలువైన చెక్కులు వారి కుటుంబ సభ్యులకు కడియం శ్రీహరి అందించారు. ఏడాది క్రితం కరోనా బారినపడి సరళ ప్రైవేటు ఆస్పత్రిలో కరోనా చికిత్స చేయించుకుంది. ఈ క్రమంలో చికిత్స నిమిత్తం ఖర్చు అయిన వైద్యఖర్చులకోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మూడులక్షలు మంజూరు అయినవని, మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్సీ కడియంశ్రీహరి బాధిత లబ్ధిదారు సరళకు అందించారు. ఈసందర్భంగా సరళ, ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ మంజూరు చేయించిన సీఎం కేసీఆర్‌కు సహకరించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు రాజేష్‌నాయక్ సరళ కుటుంబ సభ్యులు మణికాంత్ మానసవీణ తదితరులు పాల్గొన్నారు.

## కడియం, రాజయ్య ఇద్దరికి ఒక నాటకం



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీ కడియంశ్రీహరిలు ఒకరినొకరు తిట్టుకోవడం ఒక నాటకమని బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ విమర్శించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు సుభాష్ మాట్లాడుతూ వీరిద్దరి వల్ల నియోజకవర్గం 30సంవత్సరాలు వెనక్కివెళ్లిందని ఆరోపించారు. వేరేనియోజకవర్గాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఇద్దరు ఉపముఖ్యమంత్రి పదవులు నిర్వహించి నియోజకవర్గానికి ఒక్క ఫైర్‌స్టేషన్ తేలేదని, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, వందపడకల ఆస్పత్రి, టెక్స్‌టైల్స్‌పార్కు, మెగా లెదర్‌పార్కు తీసుకరాలేదని విమర్శించారు. కడియం 360మందిని ఎన్‌కౌంటర్ చేయించాడని రాజయ్య అంటారు.. రాజయ్య రాసలీలని కడియం అంటారని పేర్కొన్నారు. కోర్టు వస్తోందని చెప్పారు. ఇప్పుడు కోర్టుకూడా తరలివెళ్లిందని పేర్కొన్నారు. ఉపాధిలేక చాలామంది వలసపోతున్నారని, జాతీయరహదారి నియోజకవర్గాన్ని చీల్చుకుంటు పోతుంటే ఇక్కడ మాత్రం ఎటువంటి అభివృద్ధి మాత్రం శూన్యమని విమర్శించారు. వీరిద్దరు నియోజకవర్గానికి పట్టిన రాహువు, కేతువులాంటి వారని ఈ ఇద్దరిని పక్కన పెడితే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.

## చెరువుమత్తడిలో పడి వ్యక్తిమృతి

**కొడకండ్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** మండలంలోని మొండ్రాయి గ్రామంలో మంగళవారం ఉదయం విషాదం నెలకొంది. తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి చెరువు మత్తడిలో ఎపీ 28 టి8156 నంబరుగల ఆటోతోసహా కొట్టుకపోయిన కోటమల్లు వినోద్(52) మృతిచెందగా, మృతుడి తల్లి మాణిక్యమ్మ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకుని తహీసల్దార్ చంద్రమోహన్, ఎస్ఐ ఎల్.కొమురెల్లి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# స్టేషన్‌ఘన్‌పూర్ ఎవరి అడ్డాకాదు, జాగీరు కాదు

### నియోజకవర్గంలో స్వచ్ఛంద సర్వేకు సిద్ధమా రాజయ్య..?
### సీఎం ఆదేశాల మేరకు పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్నాను
### దేశంలో బర్తరఫ్ అయిన తొలి ఉపముఖ్యమంత్రి రాజయ్య
### ఎమ్మెల్యే రాజయ్యపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ కడియంశ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు30, ప్రభాతవార్త:** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఎవరి అడ్డా, జాగీరు కాదని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాజయ్య నూతన పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ హయాంలో కడియం శ్రీహరి అతని గిట్టనివారిని ఎన్‌కౌంటర్ చేయించాడని ఒక్కస్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే దాదాపు 360మందిని చంపించడం జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈసందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పింఛన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడకుండా వేదికమీద తాను 360మందిని ఎన్‌కౌంటర్ చేయించానని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ హయాంలో ఎన్‌కౌంటర్లు నిలిపివేయాలని తానే అప్పటి సీఎం చంద్రబాబునాయుడిని కోరడం జరిగిందన్నారు. రాజయ్యకు ఏమైనా ఇబ్బందిగా ఉంటే సీఎంకు చెప్పుకోవాలి కానీ డిప్యూటీ సీఎంగా మంత్రిగా పనిచేసిన తనపై తీవ్ర పదజాలంతో మాట్లాడడం సరికాదని, రాజయ్య బేషరతుగా తనకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్‌చేశారు. తాను పేదకుటుంబం నుంచి వచ్చానని, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఆరుపర్యాయాలు పదవులు నిర్వహించానని, నియోజకవర్గ ప్రజలు ఏనాడు తలదించుకునే పరిస్థితులు తేలేదని, ప్రతిపక్షపార్టీలు వేలెత్తి చూపేవిధంగా ప్రవర్తించలేదన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు 2014, 2018లో రాజయ్య విజయానికి పాటుపడడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాటిమాటికి స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డ తన అడ్డా అనడం సరికాదని నియోజకవర్గం ఎవరి అడ్డాకాదు జాగీరు కాదని ఈసందర్భంగా గుర్తుచేశారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాజయ్య నియోజకవర్గానికి ఏమిచేశావని ప్రశ్నించారు. వయసులో రాజయ్యకంటే తాను పెద్దవాన్నని రాజకీయాల్లో 14సంవత్సరాలు మంత్రిగా చేశానని కాస్తంత మర్యాద లేకుండా మాట్లాడితే బాధపడేవారుంటారని కొంచెం ఇంగితజ్ఞానం ఉండాలన్నారు. పార్టీ విధానాలకు లోనై ఉంటానని, తాను మాట్లాడదలుచుకుంటే రాజయ్య చిలిపిచేష్టలు, చిల్లరపనులు, అవినీతికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని అవి బయటపెడితే రాజయ్య ఒక్కగ్రామంలో తిరుగలేడని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధు పేరుతో రాజయ్య అందరిని తనవెంట తిప్పుకుంటు వారిచే దావతులు చేయించుకుంటు, ఫ్లెక్సీలు కట్టించుకుంటున్నాడు ఒకవేళ దళితబంధు రాకపోతే వారిపరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దళిత సోదరులు మోసపోవద్దని అటువంటివి సీఎం కేసీఆర్ సహించడని ఎమ్మెల్యే చెప్పినా తాను చెప్పినా దళితబంధు రాదని, అర్హులైన ప్రతీ దళితునికి కాస్త వెనుకా ముందు అయినా అందరికి దళితబంధు వస్తుందని,అప్పులు చేసి ఆగం కావద్దని హితవుపలికారు.

### స్వచ్ఛంద సర్వేకు నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా రాజయ్య..?

నియోజకవర్గ అభివృద్ధి చెయ్యాలని అవినీతి ఎమ్మెల్యేగా పేరుచెప్పుకునే పరిస్థితి తీసుకరావద్దన్నారు. రాజయ్యకు ఉన్నటువంటి మంచి లక్షణం ఏమిటంటే ఎవరుపనిచేసినా తన ఖాతాలో వేసుకుంటారు. నియోజకవర్గంలో తనకు ఓటుబ్యాంకు ఉందని స్వచ్ఛంద సర్వే చేయిస్తే ప్రజలు తనను కోరుకుంటారో రాజయ్యను కోరుకుంటారో సర్వే ఫలితాలకు రాజయ్య కట్టుబడి ఉంటావా అని సవాల్ విసిరారు. పార్టీని పక్కన పెడదాం ప్రజలు నాలుగుసార్లు గెలిపించారని విర్రవీగుతున్న రాజయ్య ఎవడు మగాడు అనేది ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయి రాజయ్య మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ ఆదేశాల మేరకే నియోజకవర్గంలో పనిచేస్తానని రాజయ్యకు అవకాశం వస్తే గెలుపుకు తాను పనిచేస్తానని తనకు అవకాశం వస్తే గెలపుకు రాజయ్య పని చేయాలన్నారు. చిల్లర మాటలు వద్దని సర్వేప్రకారం రాజకీయంగా ముందుకు వెళ్దామని పార్టీ ప్రస్తావన వద్దని ఈ సవాల్‌ను స్వీకరిస్తే రాజయ్య స్వచ్ఛంద సంస్థల ద్వారా సర్వేకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎప్పుడైనా తన ప్రస్తావన తీసుకవస్తే రాజయ్యకు ఇంగితజ్ఞానం లేదనుకుంటాను, ఈవిషయం తప్పకుండా అధిష్టానానికి చేరుతుందన్నారు. రాజయ్య మాట్లాడినా, తాను మాట్లాడినా సీఎం ఆదేశాల మేరకు కట్టుబడి ఉండాలన్నారు. తాను గాలివాటమీ రాజకీయ నాయకుడిని కాదని అంబేద్కర్ ఆశయాల ప్రకారం నీతి తప్పనని మోసం చేసే అలవాటు తనకు లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో తన పాత్ర ఎప్పటికీ ఉంటుందని కాలుపెట్టనియ్యనని అనడానికి ఎవరికి అధికారం లేదని, సంక్షేమ కార్యక్రమాల్లో తనను ఎవరు ఆపలేరని కడియం పునరుద్ఘాటించారు. రాజయ్యకు ఇదే ఫైనల్‌వార్నింగ్ అని మరోసారి తనపై అనవసరపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి హెచ్చరించారు. సమావేశంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌లు పోగుల సారంగపాణి, గాదె చంద్రయ్య, కోతిరేణుక రాములు, లింగారెడ్డి, రాజ్‌కుమార్, రూప్లనాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎడ్ల వెంకన్న, ఎంపీటీసీ రజాక్, బూర్ల లతశంకర్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, దుంపల సురేష్, రాజేష్‌నాయక్, మారజోడు రాంబాబు, ఎలమకంటి నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి, ఆగస్టు30, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దతండా(బి) శాతాపురం గ్రామంలో నూతన ఆసరా పెన్షన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పేదల జీవితానికి భరోసాతోపాటు ఆత్మగౌరవాన్ని కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకాన్ని అమలు చేసిందని, ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులుమదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎంపీడీవోఅశోక్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జరుపుల మోజీ బాలునాయక్, సుశీల, ఎంపీటీసీలు బానోతు చత్రునాయక్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని శాతాపురం గ్రామంలో జడ్పీనిధులతో చేపట్టిన సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

ప్రభుత్వం అందిస్తున్న ఆసరాపెన్షనలతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, ఎయిడ్స్,బోధకాలు వ్యాధిగ్రస్తుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండ, కొత్తపల్లి, మీదికొండ, రాఘవాపూర్, నమిలిగొండ గ్రామాలలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్యలతో కలిసి నూతన పెన్షన్‌దారులకు కార్డులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు ఇచ్చిన సీఎం కేసీఆర్‌ను అందుకు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని మారపాక రవి కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి, సర్పంచ్‌చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, గోవిందు ఆనందం, నాగరబోయిన మణెమ్మ, యాదగిరి, కందుల శ్రీలత శ్రీనివాస్, డ్యాగల ఉప్పలస్వామి, ఉపసర్పంచ్ మారపాక రాములు, మహేందర్, రంజిత్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మండల పరిధిలోని గ్రామాల చెందిన లబ్ధిదారులకు పెన్షన్‌కార్డులను ప్రతీ ఇంటింటికి వెళ్లి అందచేసినట్లు ఎంపీపీ ధరావత్ జ్యోతిరవీంద్ర గాంధీనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా గొప్ప సాహసంతోకూడిన ఆలోచన 50లక్షల మంది అభాగ్యులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు, ఒంటరిమహిళలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు. పెన్షన్ రానివారు అధైర్యపడవద్దని అర్హులైన వారందరికి ఆసరా పెన్షన్ వస్తుందని, దరఖాస్తు చేసుకోని వారు ఉంటే చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**- దేవరుప్పులలో..:**

మండలంలోని సీతారాంపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం గ్రామ సర్పంచ్‌రెడ్డిరాజుల రమేష్ పాల్గొని నూతనంగా మంజూరైన ఆసరాపెన్షన్ల కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాకూబ్‌పాషా, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బస్వ వెంకన్న, సెక్రటరీ స్వప్న, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులనే పూజిద్దాం

## ఆదర్శలో మట్టి వినాయకుల ప్రదర్శన



**కాటారం, ఆగష్టు 30, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థులు మంగళవారం పాఠశాల ఆవరణలో ముందస్తుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావుల ప్రోత్సాహంతో విద్యార్థులు పెద్ద ఎత్తున విగ్రహాలను తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి హని కలుగుతుందని విద్యార్థులు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులు కూరగాయాలు, వివిధ రకాల పండి పదరాఆనఆథలతో చేసిన వినాయకులు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని చిన్నారులు కోరారు. అనంతరం విద్యార్థులకు బహుతులను అందజేశారు.

# విద్యార్థులకు సామాగ్రి పంపిణీ



**మహముత్తారం, ఆగష్టు 30, ప్రభాతవార్త**

మహముత్తారం జెడ్పీహెచ్‌ఎస పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, సోలార్ ల్యాంప్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. శాతవాహన విశ్వ విద్యాలయం ప్రొ.సూరెపల్లి సుజాత, నోట్ బుక్స్, ఎన్‌ఆర్‌ఐ అయిన రణబోతు శ్రీనివాస్ బ్లాగులు, ఆర్‌ఈడిసిఓ సంస్థ అధికార లక్ష్మీకాంతలకు కృతజ్ఞతలకు తెలిపారు. పేద విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐలు ఉపకరణాలు అందివ్వడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ అనిల్ అధ్యక్షతన వహించగా ఉపాధ్యాయులు యం.దేవిసింగ్, సోమశ్వేర్, వాసుదేవ్, శిరీష, జి.సుశాకర్, విజయలక్ష్మీతో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

**పాల్వంచ రూరల్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

బుధవారం ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. పాల్వంచ క్రితుంగా రెస్టారెంట్‌లో జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు పసుమర్తి రాము మాట్లాడుతూ... పోలీస్, ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. మంటపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మున్సిపాలిటీ అధికారుల అనుమతి తీసుకొని విద్యుత్ సౌకర్యం పొందేందుకు ఆ శాఖ ను సంప్రదించాలని అన్నారు., నవరాత్రులు చివరి రోజు పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో పాల్వంచ ఉత్సవ కమిటీ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భారీ వేదికను ఏర్పాటు చేసి గణనాథులకు వీడ్కోలు పలికే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నుట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజలు, మంటల నిర్వాహకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడిదేశి వెంకటేశ్వర్లు, చింతలచెరువు శ్రీనివాసరావు, మానుపూరి పభ్రాకర్, చెంచాని శ్రీనివాసరావు, భీమల్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



# కృతజ్ఞత సభకు తరలిన ఫీల్డ్ అసిస్టెంట్లు




**మల్హార్‌రావు, ఆగష్టు 30, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతగా హైదరాబాద్‌లో నిర్వహించే కృతజ్ఞత సభకు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం తరలి వెళ్లారు. ప్రభుత్వం మళ్లీ విధుల్లోకి తీసుకోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షాతీరేకాలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు సిఎం కేసిఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసిన అనంతరం సభకు తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు అజ్మీర సంతోష్, దేవేందర్, బానోతు కిరణ్, తాటికొండ రాజయ్య, రవిశంకర్, మహేష్,లక్ష్మీ నారాయణ, కాల్వ సుమలత, సుమ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షునిగా భిక్షపతి నాయక్



**మల్హార్‌రావు, ఆగష్టు 30, ప్రభాతవార్త**

మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా అజ్మీర భిక్షపతిని నియమిస్తూ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు పోరిక సమ్మయ్య మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, డిసిసి జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పేర్కొన్నారు.

ఈసందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ..మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అద్యక్షులు పోరిక సమ్మయ్య, భూపాలపల్లి పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, మండల యూత్ నాయకులు సలాధి నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్తున్న మోడీ

### - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్

**ములకలపల్లి, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

రైతాంగాన్ని బడా కార్పోరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం అప్పజెప్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌లు ఆరోపించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలో పాల్గొని వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి రైతాంగాన్ని బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే విధానాన్ని కేంద్రం మెడలు వచ్చి తిప్పికొట్టామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పథకాలు రైతుబీమా, రైతుబందు లాంటి ఎత్తివేసే ధోరణి అవలంభిస్తోందని, రైతాంగానికి సబ్సిడీ ఇవ్వకుండా కార్పోరేట్ శక్తులకు రాయితీ లిస్టు దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇప్పటి వరకు ఇస్తున్న సబ్సిడీలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాసాని ఐలయ్య, కున్సోత్ ధర్మా, మాదినేని రమేష్, అన్నవరపు సత్యనారాయణ, యలమంచిలి రవికుమార్, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఊకంటి రవికుమార్, దొడ్డా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.






# డిటిఎఫ్ సభ్యత్వ నమోదు..



**మహముత్తారం, ఆగష్టు 30, ప్రభాతవార్త**

డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి మాట్లాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలన లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యదర్శి ఏ బొజ్జ నాయక్, జిల్లా కౌన్సిలర్ రాజేషం తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ టీకాను సద్వినియోగం చేసుకోవాలి



**మహముత్తారం, ఆగష్టు 30, ప్రభాతవార్త**

మండలంలో కోవిడ్ టీకాను సద్వినియోగం చేసుకోవాలని మహముత్తారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా.గోపినాథ్ వెల్లడించారు. కోవిడ్ టీకా మరియు బుస్టర్ డోసును వేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డా.రాజకుమారి, స్టాఫ్‌నర్స్ గీతాంజలి, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఫార్మసిస్ట్ భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా ఎస్పీ వినీత్ చెక్కును అందించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హనుమంతరావు ఇటీవల మరణించారు. దీంతో ఆయన కుటుంబానికి మంగళవారం రూ.లక్ష విలువ చేసే చెక్కును ఎస్పీ అందించారు. ఈ నగదును పోలీస్ సంక్షేమ నిధి నుంచి అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఎంఈవో

**జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

మండలంలోని పాపకొల్లు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో జి.వెంకట్ పాల్గొన్నారు. ఎఫ్‌ఎల్‌ఎన్ బేస్ లైన్ టెస్టులు, సెప్టెంబర్ నెలలో నిర్వహించాల్సిన పీరియడ్ ప్లాన్స్, లెసన్ ప్లాన్స్, ఇయర్ ప్లాన్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న హెచ్‌ఎంలు, టీచర్లు స్కూల్స్ సమయాలను పాటించాలని, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మండల నోడల్ ఆఫీసర్ బాలాజీ, జూలూరుపాడు కాంప్లెక్స్ హెచ్‌ఎం రామిశెట్టి శ్రీనివాసరావు, పీఎన్ పురం కాంప్లెక్స్ హెచ్‌ఎం దుర్గాప్రసాద్, పాపకొల్లు కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్‌ఎం బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూరునాగారం, ములుగు

## ఘనంగా కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మహిళా మోర్చా ఆద్వర్యంలో అధ్యక్షురాలు కడారి మాలతి ఆద్వర్యంలో చెవిటి, మూగ మానసిక వికలాంగుల విద్యార్ధులకు ఆట వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షురాలు వేషాల సత్యవతి, నాయకురాల్లు బూర పద్మ, స్వప్న, షమీల, కవిత, నిర్మల, విజయ పాల్గోన్నారు. బీజేపీ ఓబీసీ జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ ఆద్వర్యంలో నిర్వహించిన కీర్తిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని పలు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా ప్రధాన కార ్యదర్శి ఎరుకల గణపతి, బట్టు రవి, విజేందర్‌రెడ్డి, రాజునాయక్, కంబాల రాజయ్య, ఆసం సురేష్, కక్కేర్ల కార్ ్తక్, నాంపల్లి కుమార్, చిత్తారి రాఖేష్, శివనాత్రి వేణు, కామిశెట్టి కిరణ్ పాల్గోన్నారు.

## ఏఐఎస్‌ఫ్ రాష్ట్ర ఉపాద్యక్షులుగా ప్రవీణ్ ఎన్నిక

**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాద్యక్షుడుగా జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన సోత్కు ప్రవీణ్ ఎన్నికైనట్లు తెలిపారు. కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర మహాసభలో భూపాలపల్లి పట్టణంకు చెందిన ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సొత్కు ప్రవీణ్‌ను పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల ప్రవీణ్, నేరేళ్ల జోసప్, మెట్టు అనిల్‌కిరణ్, సాకేత్‌రెడ్డి, జడల రాజేశ్వరి, గుండారపు సాయి, రత్న, రమాకాంత్‌రెడ్డి, లడ్డు, సుద్దపల్లి చందు, పవన్, శ్రావన్, రాంబాబు పాల్గోన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటాపురం వాస్తవ్యులు విషాకోటి వేణుగోపాలచారి జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు ఈశ్వరి ఇచ్చిన నూతన పట్టుచీరతో అమ్మవారిని అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే అమ్మవారికి రెండు వెండి కళ్ళు, రూ.1,020లతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్చను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే



**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**
మీడియాకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్చను పరిరక్షించాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వాలదే అని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రెండవ మహాసభ ఆ సంఘం జిల్లా అద్యక్షుడు పరకాల సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు సీఎం కేసిఆర్ హామీ ఇచ్చి ఎనిమిదేళ్లు గడచినా నేటికి హామీలను అమలు పరచలేదని అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల విషయంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించటంలో తాత్సారం చేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, వోల్లాల జగన్, ఆనందం పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు గేమింట్‌కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో పాఠశాల హెడ్ మాస్టర్ మరియు సిబ్బందికి, పిల్లలకు ఉపయోగపడే సుమారు రూ.20వేలు విలువ గల గేమింగ్ కిట్లు అందించడం జరిగింది. వీటిని ప్రత్యేకంగా సిఫార్సు చేసి స్పానర్సర్ చేసిన నంబూరి మధును ఎమ్మెల్యే అబినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అద్యక్షులు పూర్ణచంద్రరావు, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎల్.ఎం.బీ సూరినారాయణ, దాట్ల శ్రీనివాసరాజు, గోళ్ళ భూపతిరావు, వెంకట్‌రెడ్డి,బలుసు సతీష్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు రాచమళ్ళ రాము, తెల్లం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రభుత్వం ఇస్తానన్న ఆర్ధిక సహాయాన్ని అందజేయాలి



**భద్రాచలం ప్రభాతవార్త :**
భద్రాచల నియోజకవర్గంలో గోదావరి వరద ప్రాంతాలలో అధికారులు తగిన విధంగా సర్వే నిర్వహించకపోవడం వల్ల ఇప్పటివరకు కూడా బాధితులకు వరద సాయం అందలేదని, నష్టపరిహారం కోసం బాధితులు ఆఫీసులు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ముంపు ప్రాంతాలలో సర్వే నిర్వహించి బాధితులకు రూ.10వేల నష్టపరిహారన్ని అందించాలని అధికారులను పొదెం వీరయ్య డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుపతయ్య, సత్యవతి, వరద బాధితులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహా గణపతి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**
మట్టి గణపతే మహాగణపతి అని వివేకవర్ధని స్కూల్ డైరెక్టర్ అమ్మ మహేష్ అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లిలోని ప్రశాంత్‌నగర్‌లో ఉన్న వివేకవర్ధని స్కూల్‌లో విద్యార్థులకు వినాయక చవితి విశిష్టతను వివరించారు. మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిషన్ ప్రసాద్‌కు రాష్ట్ర కమిటీలో చోటు

**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**



జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ యువజన విభాగం కోశాధికారిగా జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన కూచన కిషన్‌ప్రసాద్‌ను నియమిస్తూ జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామానికి చెందిన పద్మశాలీ యువజన నాయకుడు కిషన్‌ప్రసాద్ గత కొంత కాలంగా పద్మశాలీల ఐక్యత కోసం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసు ్తన్న క్రమంలో ఈ పదవిలో నియమించారు. కాగా పట్టణంకు చెందిన కిషన్‌ప్రసాద్‌కు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించటం పట్ల రాష్ట్ర ఉపాద్యక్షుడు బీమనాదుని సత్యనారాయణ, సుభాస్‌కాలనీకి చెందిన పద్మశాలీ సంఘం నాయకులు దుబాసి రాజయ్య, రామోళ్ల రాజశేఖర్ తదితర నాయకులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో పలు మండలాలకు అధ్యక్షుల నియామకం



**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఎస్‌టి డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు పోరిక సమ్మయ్య ఆద్వర్యంలో పలు మండలాలకు అద్యక్షులను నియమించారు. పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో కమిటీని ప్రకటించారు. భూపాలపల్లి, చిట్యాల, గణపురం, మహాదేవ్‌పూర్, పలిమెల, మల్హార్‌రావు, కాటారం, రేగొండ మండలాలకు నంగావత్ భాస్కర్‌నాయక్, భూక్య రాజునాయక్, అట్కర్ రాజునాయక్, పిట్టల చంద్రమౌళి, పీర్ల రామకృష్ణ, అజ్మీర బిక్షపతి, అజ్మీర కిషన్‌నాయక్, బానోతు రవిందర్‌లను నియమించారు. ఈకార్యక్రమంలో బట్టు కర్ణాకర్, బుర్ర కొమురయ్య, చిన్నన్న, రఘునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## అందరీకి వినాయక చవితి శుభాకాంక్షలు

**భద్రాచలం ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐటిడిఏ ఏజెన్సీ ఏరియా మండలాల్లోని గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు ఆదివాసీ గిరిజన కుటుంబాలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు తన చాంబర్ నుండి ఆయన మాట్లాడుతూ బుధవారం నాడు జరుపుకునే వినాయక చవితి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో కుటుంబం అంతా కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, మరి ఒకసారి ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, గిరిజన గురుకులాలలో చదువుతున్న విద్యార్ధులకు వినాయక చవితి పండుగ తనపున వారికి దీవెనలు ఇస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా అబ్దుల్ రషీద్

*మరిపెడ, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎండీ అబ్దుల్ రషీద్‌ను సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి రెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా సిపిఐ పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు జిల్లా కమిటీలో సభ్యుడిగా అవకాశం కల్పించారన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.




# పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత

## - మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి

*మరిపెడ, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మున్సిపల్



చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా 500 వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రసాయనిక వినాయక విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. రసాయనిక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదమున్నందున మట్టి వినాయకుని విగ్రహాలనే ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, సుజాత వెంకన్న, లలిత వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

## - తహశీల్ధార్ పిల్లి రాంప్రసాద్

*మరిపెడ, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

రేషన్ డీలర్లు ప్రభుత్వ చౌకధరల దుకాణం ద్వారా రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్ధార్ పిల్లి రాంప్రసాద్ రేషన్ డీలర్లను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రేషన్ డీలర్ సమయపాలన పాటిస్తూ తూకంలో తేడా లేకుండా సకాలంలో బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రతి రేషన్ కార్డు దారుడు ఆధార్ కార్డు జిరాక్సు తీసుకొని వచ్చి ఉచిత రేషన్ బియ్యాన్ని పొందాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్ కార్డు అనుసంధానం చేస్తున్నందున అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు హుస్సేన్, దాసయ్య, మల్లయ్య, అన్వర్, భద్రయ్య, శేషగిరిరావు, రామన్న, పాల్గొన్నారు.



# తెరాస గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గాంధీపురం 4వ వార్డు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ లచ్చేరి, బద్దెపురి



నర్సయ్య, గాజుల కృష్ణ, వీరస్వామి, గుండుమళ్ల రవి, పాక కృష్ణ, బండారి కళ్యాణ్, గుండ్రాతిమడుగు ప్రాథమిక సొసైటీ కమిటీ సభ్యులు గాజుల వీరన్నలు మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని జిల్లా టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి నివాసంలో కొండపల్లి కరుణాకర్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి యాళ్ల మురళీధర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకయ్య, దేవేందర్, షరీఫ్, హుస్సేన్ నాయక్, ప్రసాద్, రాంబాబు, ధర్మయ్య, సుధాకర్, సాగర్, పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి

*మహబూబాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

వచ్చే నెల 4 నుండి 7 వరకు హైద్రాబాద్‌లో నిర్వహించే సిపిఐ రాష్ట్ర




మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 4వ తేదీన లక్షలాది మందితో ఈ మహాసభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. అజయ్, నల్లు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, సాంబలక్ష్మి, పాండురంగాచారి, నాగేశ్వరరావు, శేఖర్, రాజన్న, పాల్గొన్నారు.

# దోస్త్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఈవిద్యాసంవత్సరానికి గాను మూడవ దశ దోస్త్ ఆన్‌లైన్ పక్రీయ సెప్టెంబర్12 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రవేశం పొందవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆరెం నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆధార్ నెంబర్‌తో లింక్ ఉన్న ఫోన్, పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్‌కార్డు, 10వ తరగతి, ఇంటర్ మెమొ, కుల, ఆదాయ దృవీకరణ పత్రాల ద్వారా ప్రవేశానికి 400రూ.లు చెల్లించి ఆన్‌లైన్ సెంటర్‌లో గాని డిగ్రీ కళాశాలలో గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. స్థానిక డిగ్రీకళాశాలలో బిఏ హెచ్‌ఈపి తె.మీ, ఇ.మీ, బికాం సిఏ ఇ.మీ, కోర్సులలో బోధించడానికి అనుభవం, నైపుణ్యం గల అద్యాపకులు పనిచేస్తున్నట్లు, అంతేకాకుండా అధునాతనమైన విశాలమైన డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం అందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమే కోరారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## - టిపిఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్

*మరిపెడ, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిపిఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిపిసిపిఎస్ఈఎ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులి దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నేతావత్ తండ పాఠశాలలో రాష్ట్ర ఆదేశాల మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారన్నారు. ఆ రాష్ట్ర విధానాలను మన రాష్ట్ర ముఖ్య మంత్రి పాటించాలని సూచించారు. సిపిఎస్ విధానం రద్దు కొరకు ఉద్యోగ సంఘాలు శాఖలకతీతంగా ఏకమై ఉద్యమాన్ని పునర్నిర్మించాలని కోరారు.






# విద్యతో పాటు లక్ష్యాన్ని సాధించాలి

## - పట్టణ సిఐ సతీష్

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

సమాజంలో విద్యార్థులు అనుకున్న లక్ష్యం సాధించాలంటే పట్టుదల, క్రమశిక్షణ కలిగి ఉండి విద్యనే ప్రధానంగా ఎంచుకొని లక్ష్యాన్ని




సాధించాలని పట్టణ సిఐ సతీష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సహకారంతో విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, సమాజం పట్ల అవగాహన పెంచుకొని చెడు మార్గాల వైపు ఆలోచన చేయకుండా జీవితాన్ని మెరుగు పర్చుకోవాలన్నారు. విద్య నేర్పిన గురువులతో పాటు కన్న తల్లిదండ్రులకు చెడ్డపేరు తీసుకురాకుండా వారి కలలను, ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా॥ దోలి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వై. కృష్ణప్రసాద్, కళ్లెం వీరారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బుర్ర గోవర్ధన్, అధ్యాపకులు ఎం. రమేష్, రవిశంకర్, గౌస్ పాషా, తిలక్, నరేష్, తదితరులు ఉన్నారు.

# మనోధైర్యం అందించిన ఎమ్మెల్యే సీతక్క

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

మండల పరిధి ముల్కనూరు గ్రామంలో ఇటివల మరణించిన వెనిగళ్ళ స్పందన కుటుంబాన్ని కాంగ్రేస్ పార్టి రాష్ట్ర నాయకురాలు, ములుగు



శాసనసభ్యురాలు ధనసరి సీతక్క సోమవారం రాత్రి మండల పరిధి కాంగ్రేస్ నాయకులతో కలిసి పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈసందర్భంగా ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు వెనిగళ్ళ సాగర్‌రావు, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, బాబురావు, లతో మాట్లాడి తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. పరామర్శించిన వారిలో ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, స్థానిక కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు ఆమే వెంట ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

*కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాల్లో కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. ఇంప్రూవ్‌మెంట్ కొరకు పరీక్షలు రాసిన విద్యార్థుల్లో పలువురు ఉత్తమ మార్కులు సాధించారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి విభాగంలో బోడ రాజేశ్వరి 456, భానోతు భరత్ 442, గుగులోతు అంజలి 426, బైపిసిలో బోడ బిందు 426, ధారావత్ మానస 413 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ అజిజ్‌బేగం తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

# మొక్కుబడిగా మండల సభ

## ఎమ్మెల్యే పోగానే వెళ్ళిపోయిన ప్రజాప్రతినిధులు

## చివరకు ప్రజాప్రతినిధులు లేకపోయిన నడిచిన సభ

**నెల్లికుదురు,ఆగష్టు 30,ప్రభాతవార్త**
అధికారులు,నాయకులు సమన్వయంతో పనిచేసి మండలంలోని గ్రామాల సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకరావాలని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంతో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి అద్యక్షతన నిర్వహించిన సమావేశంనకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం ఎమ్మెల్యే మరోచోటుకు వెళ్ళాలని సమావేశాన్ని నడిపించుకొండని ఎంపిపికి సూచించి ఎమ్మెల్యే అత్యవసరంగా వెళ్ళిపోయారు.కాగ ఎమ్మెల్యే మండల సర్వసభ్య సమావేశ ం గదిలో ఉన్నంత వరకు ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సమావేశం నుండి వెళ్ళగానే ప్రజాప్రతినిధులు కూడ వెళ్ళిపోవడంతో మండల సభలో ప్రజా సమస్యలపై చర్చించాల్సి న ప్రజాప్రతినిధులకు ఏలాంటి పట్టుదల ఉందో అర్దమౌతుందని ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా మండల సర్వసభ సమావేశానికి అధికారులు సైతం పూర్తి స్థాయిలో రాకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.కాగ సభలో ఒక్కోక్కటిగా శాఖల వారిగా సమీక్షా జరుగుతున్న క్రమంలో ఐసిడిఎస్ శాఖ సమీక్ష వరకు వచ్చేసరికి సభలో వచ్చిన కొద్ది మంది ప్రజాప్రతినిదుల్లో ఒక్కరు కూడలేకుండా కేవలం కుర్చీలకే ముచ్చట్లు అనే రీతిలో చెప్పాల్సి న పరిస్థితి వచ్చినందుకు మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోసారైనా మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా కాకుండా ప్రజాసమస్యల పరిష్కారం దిశలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడిఓ రాజు,తహశీల్దార్ యోగీశ్వర్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఎంపిఓ పార్దసారధి సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,నల్లాని నవీన్‌రావు,ఉబ్బని అనీల్,బిక్కు నా య ు క్ , నా రా య ు ణ రె డ్డి , వె ళి శా ల లక్ష్మి,రాజు,మంగ్యా ఎంపిటీసిలు వెన్నాకుల వాణిశ్రీనివాస్, క్రిష్ణ,నల్లాని శోభారాణి,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్‌లతో పాటు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తొర్రూరు వార్త



## బిల్వపత్రంపై గణనాధుడి చిత్రం





**నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**
జాతీయ అవార్డు గ్రహిత మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ వినాయక చవితిని పురస్కరించుకొని వినూత్నంగా బిల్వపత్రంపై గణపతి చిత్రాన్ని మూషికాన్ని 2 ఇంచుల వెడల్పు, 2 ఇంచుల పొడుగు పరిమాణంలో సూక్ష్మంగా కత్తిరించి భక్తులను ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ గత పదమూడు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం జల చర జీవరాశుల సంరక్షణ కోసం మట్టి గణపతులను పూజించి నిమజ్జనం చేయాలని తన కళాకండాల ద్వారా ప్రజలను జాగృతం చేస్తున్నట్లు అలాగే ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా ఆ గణనాథున్ని బిల్వ పత్రంపై చిత్రించి వెడుకున్నట్లు జయకుమార్ చెప్పారు.

# రాముని పేరుతో రాజకీయం చేస్తున్నారు

## సంతలో పశువులను కొన్నట్లు నాయకులను కొంటున్నారు

## ఆసర పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**నెల్లికుదురు,ఆగష్టు 30,ప్రభాతవార్త**
బిజేపి నాయకులు రాముని పేరుతో రాజకీయం చేస్తున్నారని,తెలంగాణలో ప్రజాబలం లేకపోయినా నాయకులను సంతలో పశువులను కొన్నట్లు నాయకులను కొంటున్నారని ఇదేక్కడి సంస్కృతి అని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ గర్జించారు.గురువారం మండలంలోని ఆలేరు, మదనతుర్తి, రావిరాల, వస్రాంతండా, నెల్లికుదురు మండల కేంద్రంలో అయా గ్రామాల సర్పంచ్‌లు కాలేరు శ్రీవేణి, కొమ్ము అనీల్, ఉబ్బని అనీల్, గుగులోతు విజయ, బీరవెళ్ళి యాదగిరిరెడ్డిల అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం కొత్తగా పెన్షన్ మంజూరైన పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ మంజూరి పత్రంతోపాటు పెన్షన్ డిజిటల్ కార్డులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థానక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయా గ్రామాల వేధికల్లో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షాన అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్నారన్నారు. ఇప్పటి వరకు ఎన్నో ప్రభుత్వాలను చూశాము కానీ ఎవ్వరు పేదలను పట్టించుకోలేదన్నారు.అదే విదంగా రైతుల కోసం,పేదల ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆహోర్నిషలు కృషిచేస్తున్నారన్నారు. రైతుల కోసం నిరంతర 24గంటల నాణ్యమైన విద్యుత్,రైతు బంధు,రైతు బీమ, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తు తెలంగాణలో రైతులను రాజుగా చేస్తున్న దమ్ము,ధైర్యం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. పెన్షన్లలతో వృద్ద, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ, ప్రజలకోసం ఆహోర్నిషలు పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఎల్లవేళల రుణపడి ఉండాలన్నారు. రాబోవు రోజుల్లో సబ్బండ వర్గాల ప్రజలు పేదప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ పక్షాన వెన్నెముకలా నిలపడి ముందుకు నడిపించాల్సి న బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహా-బాద్ జిల్లా ప్రజలకు మెడికల్ కాలేజీ మంజూరి ఇచ్చి వచ్చే విద్యాసంవత్సరం నుండి మెడికల్ విద్యార్ధులకు అడ్మిషన్లకు మంజూరి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఈ సందర్భంగా జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

**కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ**
మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి రూ.62లక్షల 62వేల 992 విలువైన చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఇంచార్జీ ఎంపిడిఓ కుమార్, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పిఏసిఎస్ చైర్మెన్లు గుండా వెంకన్న, దేవేందర్‌రావు, లక్ష్మారెడ్డిలు, అర్ఎస్ఎస్ జిల్లా, మండల కోఆర్డీనేటర్లు భూక్య బాలాజీ, తొర్రూరు ఏఎంసీ వైస్‌చైర్మెన్ విజయ్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,అయా గ్రామాల ఉప సర్పంచ్‌లు షరీఫ్, గుండ్లపెల్లి యాకయ్య, తెరాస మండల పార్టీ అధ్య క్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాసం రమేష్, నాయకులు మంద అశోక్, గోపగాని యాకయ్యలతోపాటు అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచ్‌లు లబ్దిదారులు పాల్గొన్నారు.





## వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలి



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీ రేట్లు పెంచుతూ కొత్త జీవో విడుదల చేయాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. భద్రాచలం రెడ్డి సత్రంలో జిల్లా అధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీ రేట్లు పెంచుతూ కొత్త జీవో విడుదల చేయాలని అన్నారు. దేశంలో రెక్కల కష్టంపై ఆధారపడి బ్రతుకుతున్న వ్యవసాయ కూలీలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు మాట్లాడుతూ ..పోడు భూములకు పట్టాలని, 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, బి.చిరంజీవి, నిమ్మల వెంకన్న, సహాయ కార్యదర్శులు గడ్డం స్వామి, వినోద్, బత్తుల వెంకటేశ్వర్లు, యాసా నరేష్, సుగుణ, ఈసం నర్సింహారావు, మర్మం చంద్రయ్య, ఆలేటి కిరణ్, రాము, చంటి పాల్గొన్నారు.

## వెయ్యి మట్టి గణనాధుల పంపిణీ

**పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**
మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని ఆవుల మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సుమారు వెయ్యి మట్టి ప్రతిమలు అందించారు. పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రంగాప్రసాద్ పాల్గొని వీటిని అందించారు. ప్రతీ ఒక్కరూ పీవోపీ ద్వారా తయారు చేసిన విగ్రహాలను వినియోగించవద్దని, మట్టి వినాయాక విగహ్రాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, చింతా నాగరాజు, ఇజ్జగాని రవి, కుశన్, కొప్పరపు రాము, సమ్మెట అప్పారావులు పాల్గొన్నారు.

## హిందూ వ్యతిరేక పాలకుల దిష్టిబొమ్మ దహనం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో హిందూ వ్యతిరేక పాలనను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల దుర్గావాహిని ఆధ్వర్యంలో హిందూ వ్యతిరేక పాలకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గావామిని జిల్లా సంయోజిక చక్కా కళ్యాణి మాట్లాడుతూ .. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తెరాస పాలకులు, నిజాం వారసుల్లా వ్యహరిస్తున్నారని, హిందూ పండుగలకు ఆటంకాలు కల్పించడం, హిందువుల భక్తిపరమైన ర్యాలీలకు అనుమతులు లేకపోవడం, ఎక్కడో కర్ణాటకలోని హిజాబ్ వివాదంలో తలదూర్చి హిందూ యువకులపై అల్లాహో అక్బర్ అంటూ రెచ్చగొట్టిన జీహాదీ యువతిని ఆడబిడ్డగా, జై శ్రీరామ్ అని నినదించిన యువకులను ఉన్మాదులుగా అభివర్ణించడం, మునావర్ ఫరూకీలాంటి జాతి వ్యతిరేకులను రక్షణ కల్పిస్తూ ఖర్చులు పెడుతూ హిందూ దేవీదేవతలను అవమానపరిచే క్యాక్రమాలకు అనుమతులు ఇవ్వడం లాంటి హిందూజాతి వ్యతిరేక పాలన తెలంగాణలో నడుస్తుందని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో దుర్గావాహిని జిల్లా సహ సంయోజిక కొత్తపల్లి నిహారిక, బూర్గంపహాడ్ ప్రఖండ సంయోజిక బూరం ప్రియాంక, సహ సంయోజిక ఈదలపరపు పుష్పలత, మండల సంయోజిక కొమ్మిడి శ్రావణి, కౌలూరి మానస, చిక్కాల నాగజ్యోతి, పాల్గొన్నారు.

## అర్ధనగ్నంగా విఆర్ఏల నిరసన

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించాలని కోరుతూ గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న విఆర్ఏలు వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నారు. సిఎం హామీ ఇచ్చినట్లుగా తమ సర్వీసులు రెగ్యులర్ చేస్తూ పే స్కేళ్లు వర్తింపజేయాలనే డిమాండ్‌తో పాటు మరి కొన్నింటిని కూడా నెరవేర్చాలని విఆర్ఏలు ఈ ఆందోళనను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా మండలానికి చెందిన విఆర్ఏలు స్థానిక తహసిల్ కార్యాలయం ముందు చేపట్టిన రిలేదీక్షలు మంగళవారం నాటికి 37వ రోజుకు చేరుకున్నాయి. కాగా మంగళవారం విఆర్ఏలు తమ శిబిరం వద్ద అర్ధనగ్నంగా తయారై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా విఆర్ఏల జెఏసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ మాట్లాడుతూ నెల రోజులకు పైబడి తాము సమ్మె చేస్తున్నప్పటికీ తమ డిమాండ్లపై స్పందించక పోగా సమ్మెలో ఉన్న విఆర్ఏలను అరెస్టులు చేయడానికి కూడా వెనకాడడం లేదన్నారు. విఆర్ఏలుగా విధులు నిర్వహిస్తున్నవారిలో ఎక్కువశాతం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని, సిఎం ఇచ్చిన హామీలను వెంటనే జిఓల రూపంలో విడుదల చేసి విఆర్ఏలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల జెఏసి మండలశాఖ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



## జ్వర కారకాలైన దోమలు లేకుండా చేసుకోవాలి

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

ఈ సీజన్‌లో డెంగీ, మలేరియా, చికిన్‌గున్యాలతో పాటు విశజ్వరాలకు కారకాలైన దోమల నివారణ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ కోరారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం వడ్డెరగూడెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో వైద్యసిబ్బందితో పాటు తిరిగి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. చాలా రోజులుగా గాబుల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగించారు. డ్రమ్ములు, పెద్దపెద్ద పాత్రలలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు వైద్యాధికారి సంగెపు సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, హెచ్ఇఓ లోక్యానాయక్, హెచ్‌వి హేమలత, ఎస్ఎన్ రజిత, ఎల్‌టి కృష్ణ, హెచ్ఎ శ్రీనివాస్, ఎఎన్ఎం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితురాలకి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

భర్త అకాల మరణానికి గురై ఇబ్బందుల్లో ఉన్న స్నేహితురాలి దైన్యస్థితిని తెలుసుకున్న ఆమె చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా ఆదుకున్నారు. గూడూరు ఉన్నత పాఠశాలలో 1991-92 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన జ్యోతిరాణి భర్త కొన్ని నెలల క్రితం మృతిచెందాడు. భర్త మరణం తర్వాత ఇబ్బందుల్లో ఉన్న జ్యోతిరాణి విశయం తెలుసుకున్న తన బ్యాచ్ మిత్రులు తమవంతుగా ఆమెకు ఆర్థికసాయమందించేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలో పరస్పరం సేకరించిన రూ.50వేల నగదును మంగళవారం జ్యోతిరాణికి అందజేసారు. ఆమె కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తనకు అండగా నిలబడేందుకు వచ్చిన తన మిత్రబృందానికి జ్యోతిరాణి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కె.నాగమల్లేశ్వర్‌రావు, నేరెళ్ల వేమన, కోరె పాపయ్య, చెన్నబోయిన లక్ష్మణ్, మండల శ్రీనివాస్, కె.నరసింహులు, రజిత, సుజాత, పాల్గొన్నారు.



## సైన్స్ ఆవశ్యకతను తెలుసుకోవాలి

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

విద్యార్థులు ప్రత్యక్షంగా సైన్స్ ఆవశ్యకతను తెలుసుకోవాలని, ఇందుకొరకు సైన్స్ సెమినార్‌లు ఎంగానో ఉపయోగపడతాయని గూడూరు ఇంచార్జి ఎమ్యీఓ శ్రీదేవి అన్నారు. గూడూరు జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల సైన్స్ సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. 'సుస్థిర అభివృద్ధికి ప్రాథమిక విజ్ఞానశాస్త్ర సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన ఈ సెమినార్‌లో మండలంలోని 9 ఉన్నత పాఠశాలల నుండి తొమ్మిది మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ క్రమంలో అయోధ్యాపురం, పొనుగోడు జెడ్పీ హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు బి.నవీన్, కె.అరవింద్‌లు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించగా గూడూరుకు చెందిన అరవింద హైస్కూల్ విద్యార్థిని ఎస్.శివదుర్గ తృతీయ బహుమతి పొందింది. కాగా ప్రథమ స్థానంలో నిలిచిన నవీన్ సెప్టెంబర్ 10న నిర్వహించే జిల్లాస్థాయి సెమినార్‌లో పాల్గొంటాడని ఎమ్యీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు హన్మంతరావు, అలీ, ఆర్గనైజర్లు ధర్మనాయక్, శ్రీనివాస్, పాషామియాలు పాల్గొనగా న్యాయనిర్ణేతలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు కృష్ణ, శ్రీనివాస్‌లు




## సాంకేతిక పరిజ్ఞానంతో సేంద్రీయ వ్యవసాయం

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

ఆరోగ్యకర ఆహారం కొరకు సేంద్రీయ వ్యవసాయాన్ని ఎంచుకోవాలని, ఇందుకొరకు రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించవచ్చని ఉజ్వల ప్రాజెక్టు రాష్ట్ర పర్యవేక్షకురాలు పి.ఉష సూచించారు. మండలంలోని తాళ్లపాటితండా గ్రామంలో లోధి స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ సహాయంతో జీవామృతాన్ని పిచికారి చేసే కార్యక్రమంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా పంటలు పండించవచ్చని అన్నారు. జీవన ఎరువులు పంటలకు పిచికారి చేయడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పెంపొందించుకోవాలని కోరారు. డ్రోన్ పద్ధతిలో తక్కువ సమయంలో ఎక్కువ పంటలకు జీవామృతాన్ని పిచికారీ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బానోతు రాధనర్సింహనాయక్ డ్రోన్‌తో పిచికారి చేయడాన్ని ప్రారంభించారు. లోధి సంస్థ సేవలను రైతులందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో లోధి ప్రతినిధులు సురేష్, కళ్యాణ్, పిచ్చిరెడ్డి, పాల్గొన్నారు.







## మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు

*గూడూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త*

చిన్న పిల్లలైనా పెద్ద మనసుతో ప్రజలకు తమవంతు సందేశమిచ్చారు ఆ విద్యార్థులు. గణపతి ఉత్సవాల నిర్వహణకు కెమికల్స్‌తో తయారు చేసిన వినాయకుడి విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. తమ గురువుల సహాయంతో మట్టి విగ్రహాలను తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సంఘటన మండలంలోని తీగలవేణి జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం చోటు చేసుకుంది. ఈనెల 31 నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్న క్రమంలో ఆ స్వామిని పూజించేందుకు మట్టి విగ్రహాలనే వాడాలని తెలియజెప్పే క్రమంలో ఆ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంతో కష్టపడి మట్టి విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించారు. ఎంతో చక్కగా తయారు చేసిన విగ్రహాలు వాటిని చూసేందుకు వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భిక్షపతితో పాటు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



## మట్టిగణపతిని పూజిద్దాం... పర్యావరణం కాపాడుదాం

*కేసముద్రం, ఆగష్టు 30, ప్రభాతవార్త*

గణపతి ఉత్సవాలలో మట్టి గణపతిని పూజించాలని, తద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని ఎస్ఐ రమేష్‌బాబు సూచించారు. పట్టణానికి చెందిన జువెలరీ షాపు యజమాని తంగెళ్లపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో తయారు చేయించిన 300 మట్టి విగ్రహాలను మంగళవారం ఎస్ఐ చేతుల మీదుగా ప్రజలకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతూ మండలంలో గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకొరకు నిర్వాహకులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నల్ల కిరణ్, గుంజపాడుగు శ్రీను, సామల నర్సయ్య, అల్లం శ్రీకాంత్, రాపోలు శంకరయ్య, సామల భాస్కర్ పాల్గొన్నారు.

**సామాజిక భాధ్యతతో ఉత్సవాలు నిర్వహించాలి....**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ధృష్టిలో ఉంచుకొని ఎవరికీ ఇబ్బందులు కలగకుండా వినాయక చవితి ఉత్సవాలను సామాజిక భాధ్యతతో నిర్వహించుకోవాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ మండలశాఖ అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్‌లు విజ్ఞప్తి చేసారు. ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా జిల్లా, మండల పోలీసులు ఏర్పాటు చేసిన పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఉత్సవాలకు సంబంధించి రసాయనాలతో తయారు చేసిన ప్లెక్సీలు కాకుండా సాధారణ రంగులతో ఉన్న క్లాత్ బ్యానర్లను ఉపయోగించాలని, శబ్ద కాలుష్యాన్ని నివారించాలని కోరారు. విద్యాసాగారం, విక్రమ్‌రావు, రవి పాల్గొన్నారు.









# మట్టి గణపతులనే పూజిద్దాం

ఏటూర్‌నాగారం, ఆగస్టు **30**, ప్రభాతవార్త : మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఐటీఐడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్) పిలుపునిచ్చారు. మంగళవారం గణేష్ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఐటీడీఏ కార్యాలయ ఉద్యో గులకు, సిబ్బందికి మట్టి గణపతి విగ్రహాల ను పంపిణీ చేశారు. ఏపీఓ వసం తరావు, ఏఓ దామోదర్‌స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, రమణ, శ్రీనివాస్, డీఈ టిడబ్ల్యూ నవీన్ కుమార్, సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.
























